రఘునాథరాయలు.

★

SPECIMEN

★

రచయిత:
కాకర్ల వెంకట రామ నరసింహము, M. A., Ph. D.,
ఆంధ్ర విశ్వకళాపరిషత్,
వాల్తేరు.

★

M. S. R. మూర్తి & కో.,
విశాఖపట్టణము.
1951

 | Re. 1

రఘునాథరాయలు.

—————:o:—————

ఒకటవ ప్రకరణము.

———:o:———

అది కావేరీనదీ ప్రాంతమునందలి యొకయటవీ ప్రదేశము. క్రీ. శ. 1614 వ సంవత్సరమ్మున. నడి వేసంగి నొకనాఁడు మిట్ట మధ్యాహ్న సమయమున నొక యాత్రికుఁడా యరణ్యమధ్యమునఁ బ్రయాణ మొనర్చుచుండెను. మధ్యందినమార్తాండుఁడు నుగ్రరూపియై యశేష జంతుసంతానముల సంతపింపఁ జేయుచుండెను. ఆతని ప్రచండ ప్రతాపమున కోర్వజాలక యమ్మహాటవి సంచరించు నఖిల ప్రాణిగణమును శీతల తరుచ్ఛాయల నాశ్రయించుచుండెను. కాని యందుఁగూడ పాపము వాని యాశలు ఫలింపవాయెను. ఆతపుచ్ఛాయలుగూడ నయ్యహర్పతి దాడికి వెఱచి యమ్మహోన్నత పాదపమూలముల నణుగారదొడంగెను. ఇట్లప్రతిహత ప్రతాపమున విజృంభించు నయ్యాదిత్యునిఁగూడ మన యాత్రికుఁడు సరకుగొన్నట్లులేఁడు. ముళ్లుపల్లములనక, కంటకశిలా ప్రదేశములనక మహాధాటితోఁ దనయాజానేయము నుడాయించుకొనుచు నాతఁడు బోవుచుండెను. తదశ్వ ఖురపుట ఘట్టనముల నాపరిసరమునఁగలగిరి గుహా గహ్వరములు ప్రతిధ్వను లీనుచుండెను. పోవంబోవ నాతఁడొకయాశ్రమోపాంత భూమిం జేరెను. ప్రశాంత పావనమగు నయ్యాశ్రమమును గాంచినంతనే, మన యాత్రికుని ముఖమం

దళమును బ్రసన్న గంభీరమాయెను. అయ్యాశ్రమము రామ
యకమాతని నాశ్చర్యచకితుని గావించెను. పచ్చని పట్టుపు
ముల వోలెనొప్పారు పచ్చికబయళ్ళును, గన్నెని తావులీను
కుసుమ పుంజములచే జెన్నారునికుంజపుంజములును, పల్లవి
కుసుమిత ఫలిత తరుషండములును, నాతనికి నేత్రపర్వ మొ
ర్చెను. ఒకవంక జలజలపారు చిన్ని సెలయేటి యిసుక తిన్నెలు
భాస్వత్కిరణ జాలములో మిల మిల మెఱసిపోవుచుండెను
మెఱుగారు కాటుక కన్నులతో హరిణశాబకములందందు గ
తులు వేయుచు దృణకణముల మునిపంట గొఱుకుచుండెను
శుకపిక శారికాసుస్వరంబులు కర్ణపేయముగ వినవచ్చుచుండెను
అందలి విహంగమ జంతుసంతతులు పరస్పర ద్వేషభావమును
గించి, యన్యోన్య సాహచర్యము నానందానందము ననుభవి
చుచుండెను. అయ్యాశ్రమ మాహాత్మ్యమును గాంచినంత
మన యాత్రికుని హృదయకుహరమున నమేయభక్తిభావము
యించెను. అంతట నాతని తురంగమ వేగమును మందగించెను
ఇప్పుడాతని రూపరేఖలు మనకు విస్పష్టముగా గోచరించు
చున్నవి. అతఁడు కుందనపుంబసిండి నిగనిగలుగల దేహచ్ఛాయ
గలవాఁడు.. ఆజానుబాహుఁడు. సమున్నత విశాలవక్షుఁడు
వెడదలై నల్లకలువలనీను కన్నులును, సువిశాలోన్నత ఫాల
మును, (శ్రీ)కారములు వోలెనింపు సొంపెసలారు కర్ణద్వయ
మునాతని సత్త్వగరిష్ఠతయు, ధీశాలిత్వమును, గుణాఢ్యత్వాభ
గ్యశాలిత్వములను వ్యక్తము సేయుచుండెను. సంపెగ పువ్వు
వంటి యాతని నాసిక, యాతని ముఖమండలమున కొకవిం

యందమును సంపాదించుచుండెను. ఆతని చూచినంతనే యాతఁడొక రాజపుత్త్రుఁడని నిర్ణయింపవచ్చును. కలికితురాయితో, ముత్తియంపుచేరుల యల్లిక బిగితో నొప్పుచునాతని యుష్ణీషమును, బంగరుజరీ పనులమించు బుసుసాక బాయమును, మెడలో మిలమిల మెఱయుతార హారములును, ఆతఁడొక మహారాజని వేనోళ్ల చాటుచుండెను. ఆతనిప్రాయము మిరువది సంవత్సరములకు మించి యుండదని యాతని చూచినంతనే గ్రహింపవచ్చును. వేయేల ఆరాకుమారుఁడు మహాంతలావణ్య మన్మథ మన్మథుఁడు.

మందమంద గమనములనాతని యశ్వరాజ మాశ్రమమునఁబ్రవేశించెను. అంతట నాతఁడా తురంగమును నవరోహించి, యచ్చోని నొక వృక్షమూలమునఁ గట్టి కాలి నడకనే పయనము సాగించినాఁడు. ఇంచుకదవ్వేగినంతనే యాతనికొక పర్ణశాల దృగ్గోచరమైనది రాకుమారుఁడా యుటజమ్మునకేగి యందు నడుమాడునొక బ్రహ్మచారిం గాంచి, తనరాకను యోగిపుంగవుల కెఱింగింపుమని కోరినాఁడు. బ్రహ్మచారియు నెలనవ్వుమొగముతో వడివడి లోనికేగి, రాజపుత్త్రుని రాకను యోగికఁదెలియఁజేసి యాతని యనుజ్ఞఁగొని రాకుమారుని లోనఁబ్రవేశపెట్టెను. యోగిపుంగవుఁ డొక కుశాస్తరణముపైనాసీనుఁడైయుండెను. ఆతని గాంచినంతనే రాకుమారుఁడు భక్తివినమ్రుఁడై సాష్టాంగ నమస్కారము గావించినాఁడు. యోగియు నాశీఃపూర్వకముగ నాతని లేవదీసి యాతడు

డలమును బరిసన్న గంభీరమాయెను. అయ్యాశ్రమము రామణీయకమాతని నాశ్చర్యచకితుని గావించెను. పచ్చని పట్టుపుట్టముల వోలెనొప్పారు పచ్చికబయళ్ళును, గమ్మని తావులీను కుసుమ మంజరులచేఁ జెన్నారు నికుంజపుంజములును, పల్లవిత కుసుమిత ఫలిత తరుషండములును, నాతనికి నేత్రపర్వ మొనర్చెను. ఒకవంక జలజలపారు చిన్ని సెలయేటి యిసుక తిన్నెలు. భాస్వత్కిరణ జాలములో మిల మిల మెఱసిపోవుచుండెను. మెఱుగారు కాటుక కన్నులతో హరిణశాబకములందందు గంతులు వేయుచుఁ దృణకణముల మునిపంట గొఱుకుచుండెను. శుకపిక శారికాసుస్వరంబులు కర్ణపేయముగ వినవచ్చుచుండెను. అందలి విహంగమ జంతుసంతతులు పరస్పర ద్వేషభావమునుజ్జగించి, యన్యోన్య సాహచర్యము నమందానందము ననుభవించుచుండెను. అయ్యాశ్రమ మాహాత్మ్యమును గాంచినంతనే మన యాత్రికుని హృదయకుహరమున నసూయభక్తిభావ ముదయించెను. అంతట నాతని తురంగమ వేగమును మందగించెను. ఇప్పుడాతని రూపరేఖలు మనకు విస్పష్టముగా గోచరించుచున్నవి. అతఁడు కుందనపుంబసిండి నిగనిగలుగల దేహచ్ఛాయ గలవాఁడు.. ఆజానుబాహుఁడు. సమున్నత విశాలవక్షుఁడు. వెడదలై నల్లకలువలనీను కన్నులును, సువిశాలోన్నత ఫాలనమును, (శ్రీ)కారములు వోలెనింపు సొంపెసలారు కర్ణద్వయమునాతని సత్త్వగరిష్ఠతయు, ధీశాలిత్వమును, గుణాఢ్యత్వభాగ్యశాలిత్వములను వ్యక్తము సేయుచుండెను. సంపెగ పువ్వువంటి యాతని నాసిక, యాతని ముఖమండలమున కొకవింత

యందమును సంపాదించుచుండెను. ఆతని చూచినంతనే యాతఁడొక రాజపుత్త్రుఁడని నిర్ణయింపవచ్చును. కలికితురాయితో, ముత్తెయంపుచేరుల యల్లిక బిగితో నొప్పారునాతని యుష్ణీషమును, బంగరుజరీ పసలమించు బుటుసాక జాయమును, మెడలో మిలమిల మెఱయుతార హారములును, ఆతఁడొక మహారాజని వేనోళ్లఁజాటుచుండెను. ఆతనిప్రాయ మిరువది సంవత్సరములకు మించి యుండదని యాతని చూచినంతనే గ్రహింపవచ్చును. వేయేల ఆరాకుమారుఁడు మహితలావణ్యా మన్మథ మన్మథుఁడు.

మందమంద గమనములనాతని యశ్వరాజ మాశ్రమమునఁ బ్రవేశించెను. అంతట నాతఁడా తురంగమును నవరోహించి, యశ్వాని నొక వృక్షమూలమునఁ గట్టి కాలి నడకనే పయనము సాగించినాఁడు. ఇంచుకదవ్వేగినంతనే యాతనికొక పర్ణశాల దృగ్గోచరమైనది రాకుమారుఁడా యుటజమ్మునకేగి యందు నడయాడునొక బ్రహ్మచారిం గాంచి, తనరాకను యోగిపుంగవుల కెఱింగింపుమని కోరినాఁడు. బ్రహ్మచారియు నెలనవ్వు మొగముతో వడివడి లోనికేగి, రాజపుత్త్రుని రాకను యోగికిఁ దెలియఁజేసి యాతని యనుజ్ఞఁగొని రాకుమారుని లోనఁబ్రవేశపెట్టెను. యోగిపుంగవుఁడొక కుశాస్తరణముపైనాసీనుఁడైయుండెను. ఆతని గాంచినంతనే రాకుమారుఁడు భక్తివినమ్రుఁడై సాష్టాంగ నమస్కారము గావించినాఁడు. యోగియు నాశీఃపూర్వకముగ నాతని లేవదీసి యాతడు

సుఖాసీనుడైన పిదప చిఱునవ్వొలయు నెమ్మొగముతో నిట్లు పలుకరించినాఁడు.

"ఓహో! రఘునాథుఁడా! ఎన్ని దినములకుఁజూచి నానునాయనా నిన్ను. ఓహో దినములేమి? కొన్ని సంవత్సరములే నిజముగా గడచినవి. ఆనాఁడు నేను తంజాపురమునకుఁ దఱచు వచ్చుచుఁ బోవుచుండెడి వాడను. అప్పటికి నీవు చాల పసివాడవు. రెండు మూడేండ్లక్రితము నిన్నొకమారు బృహదీశ్వరాలయమునఁ జూచినాను. అచ్యుతనాయనింగారికి సేమమేకదా!"

రఘు:— తమ యాశీర్వాదబలమున సేమముగానే యున్నారు. వారియాజ్ఞానుసారమే నేనీ ప్రాంతమున కేతెంచినాను.

యోగివర్యునిమోమున దృశ్యాదృశ్యముగ నించుక కఠోరతతోఁచి వెంటనే యంతరించినది. ఆతఁడు మగుడ యథాప్రకారముగనే ప్రసన్నవదనముతో నిట్లు ప్రశ్నించినాఁడు.

ఋషి:— ఏమని వారియాజ్ఞ?

రఘు:— ఈ ప్రాంతమున చోళగుడను నొక దొంగల తేడుగలడు. అతఁడు తఱచుగా సీమధ్య, తంజాపురీ రాజ్యము పైఁబడుచు, దోపిడిసేయుచున్నాఁడు; మానవతుల చెఱపట్టుచున్నాఁడు. గోబ్రాహ్మణుల హింసింపుచున్నాడు. అవాచ్యములగు ఘోరకృత్యముల గావింపుచున్నాడు. వానిహింసల కోర్వలేక ప్రజలందఱు నాయనిగారితో మొఱవెట్టుకున్నారు. ఆదుండగీని దండించి రావలెనని నాయనిగారి శాసనము.

యోగివదనమండలమునఁ గ్రోధకాఠిన్యములొక్క మారు పొడసూపి యంతలోనే యంతరించినవి. కాని యీమార్పు రఘునాథుని నిశితదృష్టినవి తప్పించుకొనలేక పోయినవి. కాని రఘునాథుఁడా క్రోధకారణమును వేగా నూహించినాఁడు. చోళగుని దౌర్జన్యమే ముని కసుకకుఁ గారణమనుకొనినాఁడు. క్షణమాత్రములో భావనియుఁ దేఁకొని అచ్చెరువందిన వాని వోలె నిట్లుపలికినాఁడు.

ఋషి:— ఏమి? చోళగుఁడా? ఆపేరైన నెప్పుడు వినలేదే. ఎవ్వఁడా ప్రజాకంటకుఁడు నాయనా! రఘునాథా! నీసౌశీల్యమును వేనోళ్ల గొనియాడవలయును. నీ శౌర్యము సర్వజనశ్లాఘ్యము. నీ పితృభక్తి ప్రశంసార్హము. నిక్కముగ రాజద్రోహులు, ప్రజాకంటకులు దండింపదగినవారే. కాని నీవొంటరిగ.........

రఘు:— లేదు. నేనొంటరిగ రాలేదు. సేనాసమేతముగనే వచ్చినాను. ఇచ్చటి కనతిదూరముననే మాసేనలు విడిసియున్నవి. నిన్ననే యొకసన్యాసి మా సేనావారమునకేతెంచి, యుండలి తమయునికి నెఱింగించినాఁడు.

ఋషి:— ఏమని చెప్పినాఁడు?

రఘు:— సమీపముననే యొక యాశ్రమము గలదనియు, నందు చిద్ఘనానందులను యోగసిద్ధులు నివసించుచున్నారనియు వారిని దర్శించుట సకలకార్యసాఫల్య హేతువనియుఁ జెప్పినాఁడు. పూజ్యపూజావ్యతిక్రమమాపదలన్నింటికి నాల

వాలమని యూహించి, తమదర్శనముసేసి, నాజీవితమును ధన్యతమము గావించుకొన నేతెంచితిని.

ఋషి:— అట్లా; సరే—కాని చూచోళగుడంతటి యసాధ్యుడా? సేనాసమేతముగ నేతెంచితి ననుచున్నావే?

యోగీంద్రుని వదనమునందో చిన మందహాసాంకురమును రఘునాథుడు చూడకపోలేదు. ఆతని హృదయమున భక్తిభావ మించుకయూగిస లాడజొచ్చినది. సంశయాంకురము తలసూపదొడగినది. కాని యంతలోనే యాతడు సమాధాన పడెను.

రఘు:— సాధ్యుడో? అసాధ్యుడో? నేనిప్పటికెట్టి నిర్ణయమునకును రాలేదు. అతడొక భైరవోపాసకుడట. భైరవుని యనుగ్రహమున దురాపములగు వరములను బడసి యున్నాడట. కాని...

ఋషి:— కాని—నీవు వానిని విశ్వసింపజాలవు. అంతేనా?

రఘు:— ఔను. యోగీంద్రుడొకవెడ నవ్వునవ్వెను అది విపరీతమగు పయఃపూరమువోలె రఘునాథునకు దోచినది.

ఋషి:— తనబలమును, ఎదిరిబలమును దెలిసికొని ప్రవర్తించుట ప్రాజ్ఞుల లక్షణము; కేవలము తనబలముపైనే యాధారపడి, యెదిరిబలమును సరకుసేయకుండుటయు వీరలక్ష

ణాసే కాని యది సాహసైక మూలమని కొందఱి యభిప్రా యము. నీవు వీరపురుషోచితముగఁ బల్కినపల్కులు మాకానం దమును జేకూర్చినవి. కాని వాని యానుపానులేమైనఁ గనుగొంటివా?

రఘు:— లేదు. ఇప్పటికాతని యునికియే మాకు తెలియదు.

చిద్ఘనానందుల ప్రసంగము రఘునాథునకంతగారుచిం పలేదు. చోళగుని విషయమున నాతఁడేల యంతశ్రద్ధ గైకొను చుండెనో రామమారునకర్థము కాలేదు. అతఁడించుకసేపు సంశ యాకులితమనస్కుఁడైనాఁడు. కాని వెంటనే నింద్యములగునట్టి భావములకుఁ దావొసంగి నందులకై తన్నుదానే నిందించుకొని నాఁడు. చిద్ఘనానందు లాతనిముఖమువైపొక్కసారి దృష్టి సారించి, యాతని హృదయగతాభిప్రాయమును గ్రహించిన వాఁడు వోలెనించుక తలయూచి, వెడవెడ నవ్వెను. రఘు నాథున కరికాలు మంట నెత్తికెక్కినది. కాని తనకోపమును దానే దిగమ్రింగుకొన్నాఁడు. ఇంక నచ్చట దానుండుట తనకుఁ గాని మహర్షికిగాని యానందదాయకముగాదని యూహించి నాఁడు. క్షణములో నాయూహయే బలీయము కాగా, నాస నమునుండి లేచి "స్వామీ! ఇంకనేను సెలవుగైకొందును" అని బద్ధాంజలియైపల్కినాఁడు. కాని యోగి యందులకంగీకరింప లేదు సరికదా యాతనిచేతులు పట్టుకొని కూర్చుండఁజేసినాఁడు. రఘునాథుఁడు యోగిపుంగవుని కరస్పర్శమున నించుక యులికి పడినాఁడు. ఏమి యీచేతుల కఱకుఁదనము? మఱియు యోగి

శారీరక బలమును రఘునాథునాశ్చర్య చకితుని గావించినది. నిరాహారులై యడవుల తపించు జడదారులకింతటి శారీరక బలముండునా? యోగమాహాత్మ్య మట్టిదై యుండునని యాతఁడు సమాధానపడెను. రఘునాథుఁడు సమాధిభావనాపథమునుండి మరలింపుచుఁ జిష్ణునానందుఁడిట్లు ప్రక్రమించెను.

“ఓహో! ఇదియేమి? ఇంతలోనే మరలఁబ్రయాణమా? చాల యెండపడి వచ్చినావు. ఈదినమంతయు నీవిచ్చటనే మా కతిథిగా నుండవలయును; ఇదియాశ్రమోచితమగు మర్యాద.”

“మీయవ్యాజకృపకు నేనెంతయుఁ గృతజ్ఞుఁడను. కాని నేనీవిషయమున నస్వతంత్రుఁడను. పితృవాక్య పరిపాలనము నా కవశ్యకర్తవ్యము. చోళగ సంహారమగువరకు నెందును మసలరాదని మానాయనగారి యాజ్ఞ. ఇప్పటికే నేను వారియెడ మహాపరాధము గావించినాను. ఇంకనిందుండఁజాలను. క్షమింప వలయును.”

“అట్లా! మీనాయనగారి యనుజ్ఞలేనిదే నిన్నిందుండు మని ననును బలవంతముసేయను. కాని, వచ్చినవాడవు వచ్చినట్లే మరలిపోవుట పాడికాదు. మా యాతిథ్యమునొకించుకయైనఁ గైకొనవలయును. ఇది సత్పురుష సంప్రదాయము.”

రఘునాథుఁడొకించుక యాలోచనలో పడినాడు. ఆతని మన సేలకో సంశయగ్రస్తమైనది. ఇట్లాలోచనాధీనమానసుఁడైయున్న రఘునాథునకెట్టయెదుట, శంపాలత వోలె నొక యంగనామణి గోచరించినది. ఆమెను జూచినంతనే యాతఁడా

శ్చర్యచకితుఁడైనాఁడు. యోగీంద్రుఁడామెను జూడలేదు, అతని వీపామెవైపు తిరిగియున్నది. యోగికి వెనుకప్రక్క సనతి దూరమున నున్న ద్వారము నానుకొని యామెనిలిచియున్నది. అందామె యూరక నిలచియుండలేదు. హస్తసంజ్ఞచే రఘునాథుని, యోగివర్యు నాతిథ్యమును స్వీకరింపవలదని, హెచ్చరించుచున్నది. వేడుకొనుచున్నది. ఇచ్చట చెప్పినవిషయములన్నియు నరనిముసములో జరిగిపోయినవి. రఘునాథుఁడామె యభిప్రాయమును గ్రహించినాఁడు. ఆమె యెవ్వరైననేమి? ఏకారణముచేతనో తన్నాయాతిథ్యమును స్వీకరింపవలదని యుద్బోధించుచున్నది. తన చిత్తముగూడ సంశయాకులమై యుయియున్నది. కావున నందేమియుఁగైకొనక పయనము సాగించుటయే యుత్తమమని యాతఁడు నిశ్చయించుకొనినాఁడు. వెంటనే యోగికిట్లు ప్రత్యుత్తర మిచ్చినాఁడు.

"స్వామీ! నాయవినయమును మన్నింపుఁడు. ఇప్పుడు నేనిందేమియు స్వీకరింపఁజాలను. నాకిటువంటి యెండయొక లెక్కలోనిదికాదు. నాశరీరమున నించుకంతయు బడలిక లేదు. నాయనుయాయులు నాకొఱకెదురు సూచుచుందురు. ఇప్పటికే చాలప్రొద్దుపోయినది. నాకనుజ్ఞయియుఁడు."

యోగిముఖమండలమున గ్రోధకాంతిస్ఫులింగములు తెలసూపినవి. అతని ముఖముక్షణకాలముద్దీప్తమైనది. కాని యుంతలో నే యాతఁడు సమాధానపడినాఁడు.

"సరే అట్లేకానిమ్ము. నీయిచ్ఛయే నాయిచ్ఛ. మంచిది పోయిరమ్ము."

రఘునాథుఁడప్పటికే తన యాసనమునుండి లేచియు న్నాఁడు. ఒక్కమారాతఁడు ద్వారమువంక దృష్టిసారించెను. కాని యెందాతని కామె కానుపింపలేదు. యోగియు నాతనితోడనే లేచినాఁడు. కాని రఘునాథుఁడాతని వారించి, త్వరిత గతి నీవలికివచ్చి, తన తురంగమము నధిరోహించి, పయనము సాగించినాఁడు. ప్రయాణము సేయుచున్నాఁడేగాని యాతనిమనసు మనసులో లేదు. అప్పుడాతని మనస్సులోఁ దాండవింపుచున్న ప్రశ్న యొక్కటే— ఎవ్వారామె?

రెండవ ప్రకరణము.

"ఏమండీ తిమ్మావధానులుగారూ! ఏమంత తొందరగా బోవుచున్నారు. ఎన్నియేండ్లు వచ్చినను మీజవసత్త్వములు మాత్రమట్లే చెక్కుచెదరక నిలిచియున్నవి. మహాదృష్టవం తులు" అని యొకనాటిప్రాతః కాలమున జంద్రగిరియందలి యొక వీధిలో నొక విప్రునింకొక విప్రుఁడుపలుకరించినాఁడు. వడిగాఁబోవుచుండియుఁ దిమ్మన యావాక్యముల నాలించినాడు. వెంటనే యారెండవబ్రాహ్మణునితో నాతడిట్లు ప్రసంగింప మొదలిడినాఁడు.

"ఓహో బుజ్జావధానులుగారా! పరాకుగా నుండుటచే మిమ్మునరిగాఁదొలుతనే గుర్తింపలేకపోయినాను. అదృ ష్టమో? దురదృష్టమో? ఈదినముననే తేలిపోవును కదా"

"ఏమది? విశేషములేమైనఁగలవా?"

"బాగున్నది. విశేషములేమైనఁగలవా? అని యింకను బ్రశ్నించుచున్నారా? ద్వీపాంతరమునుండి వచ్చినారా యేమి?"

"ఇంచుమించుగ నట్లేయనవచ్చును. ద్వీపాంతరము నుండి కాకున్నను, సీమాంతరమునుండియే వచ్చినాను. ఈమధ్య నేను కాశీ విశ్వనాథుని సేవింపనేగినాను. ఆరు నెల లాయె నేనీ చంద్రగిరినివీడి, నేఁడే మరలి వచ్చినాను."

"అట్లా! అందులకే మీరిట్లు ప్రశ్నించుట. విశేషము లన్న విశేషములా. కొంపలంటుకొను చున్నవి. కాని మనవంటి వారికి మాత్రము కొంతచేయి తడియుగుటకదే మంచితరుణము."

"ఎట్లెట్లూ? కొంచెము వివరించి చెప్పుఁడు మీ పున్నెమాయె."

"వివరించుట కేమున్నది. ప్రతిబిద్యముపాటి మానిక. మన ప్రభువులు వేంకటపతిరాయలవారు పరమపదించిరి. భూరి దానములు సేయబడునని వినికిడి. ఏమో! వేళకచ్చుటికేగి యున్నచో నేమైనఁద్రృణమో కణమో ముట్టకపోవునాయని నాయాశ. మీరుకూడ వచ్చుట మంచిది."

"వచ్చుటకు నాకెట్టి యభ్యంతరమును లేదు. ఇట్టిసద వకాశములు మనకు తఱచు లభింపవుకదా! అయినను నన్నొక సందేహము బాధించు చున్నది."

"ఏమది."

"ప్రభువులు వైష్ణవులు కదా! మనము స్మార్తులము. మనకిందేమి లభించును?"

"ఓహో! ఇదియా మీ సందేహము. అవును. మీరీ మధ్యనీ యూర లేరుగా. అందులకే మీకిట్టి ధర్మసందేహములు కలుగుచున్నవి. (ఇంచుకదరికేగి మెల్లగా) ఇందొక పరమరహస్యమిమిడి యున్నది. అది రాజకీయము. ఎవ్వరికి నెఱిగింపనని ప్రమాణము చేసినచో చెప్పుదును."

"ఏమి? రహస్యమా? ప్రమాణములకేమి లెండు? లక్ష చేసెదను. నేనెవ్వరితోడను జెప్పను, చెప్పుటవలన నాకేమి యూడిపడును? వేగమాపరమరహస్య మేమో సెలవిండు."

"వేంకటపతిరాయలవారు తనమరణమునకుఁ బూర్వము రెండు మూఁడు నెలలు రోగపీడితులై యుండిరి. ఒకనాఁడు వారుసచివ సామంతదండనాథాదులఁదన యంతికమునకురావించి, తనయనంతరము తన యన్నకుమారుఁడు శ్రీరంగరాయులే రాజ్యమునకు రావలయుననియు, దనకుఁబుత్రసంతతి లేదనియుఁజెప్పినారఁట."

"(ఆశ్చర్యముతో) అదియేమి? రాయలవారి కేమైన మతిభ్రమణము గల్గినదా? వేంకటాంబ గారికిఁదనయుఁడు గలడుకదా! ఆమెయు రాయలవారి దేవేరులలో నగ్రగణ్యురాలు, ఈవైపరీత్యమేమి? ఆసభ్యులలో నెవ్వరికి నీయంశము స్ఫురింపనేలేదా?"

" స్ఫురింపకపోలేదు. కాని రాయలవారే యందులకు సమాధాన మొసంగియుండిరి."

" ఏమని? "

" వేంకటాంబా గర్భశుక్తి ముక్తాఫలమని మనమందరము భావించు నా బుడుతడు నిజముగా నామె గర్భమున జనించిన వాఁడు కాడఁట. ముచ్చటకై వేంకటాంబగారాతనిని బెంచినారఁట. ఆమెమనసు చిన్నబుచ్చుట కిష్టములేక రాయలవారు నాకుఱ్ఱని నట్లే లాలించినారఁట. అన్నకుమారున కన్యాయము జరుగునేమోయని తన మరణావసరమున నారహస్యము సచివ సామంతాదులకుఁదెలియఁ జేసినారఁట. ఈ రహస్యము రాయలవారికిని వేంకటాంబగారికిని దప్ప మరియెవ్వరికిని దెలియదఁట."

" ఆదాసి యేమైనది?"

" ఆపిల్లవానిని గనిన యనంతరమైదారు రోజులలోనే మరణించినదఁట,"

" ఎంతచిత్రమైనగాథ. అయిన నిప్పుడు శ్రీరంగరాయలవారే సింహాసనము నధిరోహింతురన్న మాట,"

" అదిగో ఆవిషయమే యిప్పుడు సందేహాస్పదముగానున్నది. ఇప్పుడు రాజాస్థానమున రెండు కక్షలు బయలుదేరినవి."

" అదియేల? రాయలవారే స్వయముగా తనయనంతరము సింహాసనమునధిరోహింప నెవ్వఁడర్హుఁడో నిర్ణయించినారుకదా, ఇంక శంకాతంకములకు తావేది?"

" మీకును నాకును లేకపోవచ్చును. గాని యందుగల సభ్యులే కొందఱామాటలను విశ్వసింపలేదు. మఱియు వేంకటాంబగారి తమ్ముఁడు జగ్గరాజను నాతండొక్కఁడు గలడు. మరణావసరమున రాయలకు మతిభ్రమణముగల్గినదనియు, నందుచే నప్పటియాయన యాజ్ఞయాదరణ యోగ్యముగాదనియు, నాతడు ప్రచారముసేయఁదొడఁగెను. అతనిపాట కాతనియక్కగారు తాళమువేయుచున్నది. ఇంతకు మంత్రి సామంతాదులలోఁ గూడ భి న్నా భి ప్రా య ము లు గ ల వ ని మొదటనే చెప్పినానుకదా."

" రాయలకు మతిభ్రమణమేల కలుగవలెను?"

" శ్రీరంగరాయల పక్షమువారెల్లో రాయలకు మందుపెట్టి మతి విరిచినారని, గొబ్బూరిజగ్గరాజుగారి ప్రచారము."

" పక్షమువారనగా? "

" శ్రీరంగరాయల తల్లియగు తి రు మ లాం బ మొదలగువారు "

" రామ! రామ! నేనీమాట విశ్వసింపఁజాలను. తిరుమలాంబగారు మహాసాధ్వి."

"మనము విశ్వసించినను విశ్వసింపకపోయినను మంత్రులు కొందఱామాటలను విశ్వసించిరి. దండనాథులందఱు నించుమించుగా జగ్గరాజు పక్షమువారే,"

"మహామంత్రులీవిషయమున నేమందురు?"

"ఏమందురు? ఇటునటు చెప్పలేక యూరకుందురు?"

"ఇంతటి రహస్యవిషయమున నిజానిజములు తేల్చుట కష్టమే. కాని నిజమునిలకడమీాద తేలకపోదు. కాని సామంతులు గూడ జగ్గరాజు మాటలనే విశ్వసించుచున్నారా?"

"ఇంచుమించుగ నందఱును జగ్గరాజు పక్షమే యవలంబించియున్నారు. ఒక్క తంజాపురమువారు మాత్రము శ్రీరంగరాయల పక్షమున నున్నారని వినికిడి."

"ఓహో ధర్మమున కింకను నిలువనీడ కలదన్నమాట. అచ్యుత నాయనింగారు మహాభక్తులనియు, వితరణఖనులనియు వినియున్నాను. నాఁడు శ్రీకృష్ణరాయలవారికి తిమ్మరుసు వోలె నామహారాజునకు రాజనీతి విశారదులలో నగ్రగణ్యులగు గోవింద దీక్షితులవారు మహామంత్రులఁట"

"అన్నిటికంటె ముఖ్యవిషయమును జెప్పమరచినాను. అచ్యుతనాయనింగారి కుమారుడు రఘునాథరాయలు మహాపరాక్రమశాలి. ఆయన అన్నివిషయములలోను అపర శ్రీరామచంద్రుండే. ఆనాఁడు, వేంకటపతిరాయలవారు తనయంత్య సందేశమునిచ్చిననాఁడు, రఘునాథరాయలవారుకూడ వచ్చి

యున్నారు. ఆయన మరణవాఙ్మూలమునాయన స్వయముగా వినియున్నారు. కావుననే తంజాపురమువారు మాత్రము శ్రీరంగ రాయల పక్షమును హరిహరాదు లడ్డమైనను వీడువారుకారు.”

“ రఘునాథనాయనింగారిప్పుడీ యూరనేయున్నారా?”

“ లేదు. వారి తండ్రిగారు త్వరగారమ్మని కబురంపుట వే, సభజరిగిన మరునాడే యీ యూరు వీడినారు.”

“ అంత త్వరగా వారు కబురంపిన కారణము?”

“ చోళగుడను నొకమాయావికలడఁట. వాడొక మహా మాంత్రికుఁడఁట. వాడు దొంగల గుంపులకు నాయకుఁడై, దేశ ముపైఁబడి దోచుకొను చున్నాఁడఁట. మానవతుల పాలిటి సాక్షాన్మృత్యువై యాతఁడు సంచరించు చున్నాడఁట. ఈమధ్య తంజాపురములోఁ గూడఁ గొన్ని యుఁజడులు కలిగినవఁట. వానిని దండింప రఘునాథరాయలవా రేగియున్నారు.”

“ వారన్నిటసమర్థులు ” ఏడాది క్రితము, గోలుకొండ నబాబుతో వేంకటపతిరాయలవారిససంభవించినమహాయుద్ధమున నయ్యేకైక వీరుఁడు గావించిన విశృంఖలవీరవిహార మఖిలజన శ్లాఘ్యముకదా! వారికీదొంగలగుంపు లొక లెక్కయా! చీమలవలె నలిగిపోవుదురు.”

“ అట్లనుకొనరాదు. చోళగునకు రహస్యముగా బుడత కీచులుకూడ సాహాయ్యము సేయుచున్నారఁట. వారు సముద్ర యాన ప్రవీణులు; చోళగుని నివాసముకూడ దేవికోటయును

నొకద్వీపము. అది కావేరీ సాగర సంగమ ప్రదేశమున కనతి దూరమున, సముద్రాంతర్వర్తియై యున్నది. మఱియుఁ బాండ్య తుండీరాధిపతులుగూడ, చోళగునే ప్రోత్సహించు చున్నారట. వారికి తంజాపురమువారితో నిత్యవైరముకదా!"

"అట్లయినఁ దంజాపురమువారు శ్రీరంగరాయలపక్షమవలంబించినారు కావునఁ బాండ్యతుండీరాధిపతులు జగ్గరాజునకు సాహాయ్యము సేయుదురన్నమాటయే."

"ఔను. జగ్గరాజుపక్షమే. అచిరకాలములోనే తుండీరాధిపతియగు కృష్ణభూపతియుఁ బాండ్యనాథుఁడగు ముత్తువీరప్పయు నీనగరమున కేతెంతురని యొక వార్త."

"అయ్యో! అట్టిసమయమున నిచ్చట రఘునాథనాయనింగారున్న నెంతబాగు. ఇంక శ్రీరంగరాయల పక్షమున నొక్కమాటయైన నాడు వారుండరను కొందును."

"కాదు కాదు. వేంకటపతిరాయలవారి కుడిభుజమును, తంజాపురాధినేత యగు నచ్యుతరాయలవారికి పరమ మిత్రుఁడును, అగు వెలుగోటి యాచమనాయనింగారు కలరు. వారనిన జగ్గరాజునకు సింహ స్వప్నము. పాండ్యతుండీరాధిపతులకాతని బలపరాక్రమములు క్రొత్తవి కావు."

"అదియెట్లు?"

"ఒకమారు కృష్ణభూపతి సామ్రాజ్యముపై నెదురుతిరిగి కప్పము చెల్లించుట మానినాఁడు. వేంకటపతి

రాయలవారి రాయబారి నవమానించి పంపినాఁడు. అంతట రాయలువారు క్రుద్ధులై యాచమ నాయనింగారిని, ససైన్యముగ నాతనిపైకి పంపినారు. అప్పుడు పాండ్యతుండీరపతులు లేకపైరి. తంజాపురమువారుమాత్రి మానాడునూడ సామ్రాజ్యమునకే సాహాయ్యము గావించిరి. అమ్మహాయుద్ధమున యాచమనాయనింగారనుపమాన పరాక్రిమాతిశయమును జూపినారు. కృష్ణభూపతిని చెఱఁగొని, రాయలవారి సమ్ముఖమునఁబెట్టిరి. ఆనాటినుండి మొన్న మొన్నటివరకు కృష్ణభూపతి చెరసాలయందే కాలము గడపెను. మహమ్మదీయులతోడి యుద్ధమునఁదన విజయములకు మూలకారకుఁడైన రఘునాథుఁడు కోరగా, రాయలు కృష్ణభూపతిని విముక్తుని గావించెను.

“ఇంత గ్రింథము కలదా! కృష్ణభూపతి యెంతకృతఘ్నుఁడు. తన్ను చెఱనుండి విడిపించిన తంజాపురమువారి యెడనే ద్రోహము తలపెట్టినాఁడు.”

“ఔను. పరిస్థితులన్నియుఁ జాలవిషమముగ నున్నవి. తుదకు పర్యవసానమెట్లుండునో.”

“యతోధర్మ స్తతోజయః. పర్యవసానమంతేకాని తిమ్మనగారూ! మరల మొదటకే వచ్చుచున్నాను. మీరు సెలవిచ్చిన యీయుప పత్తులేవియు మనకుగూడ భూరిదానములు లభించునను మీవాక్యమును సమర్థింపలేకున్నవే. మాటల సందడిలో నసలువిషయమునే మఱచినట్లున్నారు.”

"అయ్యా బుద్ధిసాధానులుగారూ! రామాయణమంత యువిని రామునకు సీతేమి యగునని ప్రశ్నించినాడఁట! ఇప్పు డుభయపక్షముల వారికిని గావలసినది ప్రజల సదభిప్రాయము. ఇరుపక్షముల వారును శ్రాద్ధకర్మ చేయుచున్నారు. మత వివక్షత లేకుండ దానధర్మములు సేయుచున్నారు. కావుననే మనకును గొంత లభింప గలదని మనవి చేసినాను."

"అసాధ్యులండీమీరు, నిజముగా నీయిరుపక్షములలో నెవ్వరైన మిమ్ముఁదమకు మంత్రిగాఁ జేసికొనినచో వారిపక్షమే తప్పక విజయవంతము కాఁగలదని, నేను నొక్కి వక్కాణింపగలను."

"సరి సరి. నేనే మహామంత్రినైనచో నీశ్రాద్ధమున నొక లక్ష దీనారములైనను బ్రతిగ్రహింప కుందునా? ఇంతకు దైవమనుకూలముగా లేదు. త్వరపడుడు. కాలాతి క్రమణమైన చోఁగార్యకలాప మంతయుఁ జెడును."

మూడవ ప్రకరణము.

అది తంజాపురీ రాజప్రాసాదమునకు వెనుకనున్న లీలోద్యానము. వెన్నెలఱేడు తనచల్లని కిరణములచే నిదాఘసంతప్తమగు జీవలోకమున కించుక హాయిని చేకూర్చుచుండెను. అమృతకిరణునకు చేదోడువాదోడుగాననిలకుమారుఁడును బ్రచారము సేయుచుండెను. పుష్పితతరులతా సంతతులు కమ్మని తావు లీనుచుండెను. ఊరంతయు మాటుమణిగి యుండెను. ఉద్యాన

వనమునం గూడ, నెల్లయెడల నిశ్శబ్ద వాతావరణమే తాండవించుచుండెను. అప్పుడప్పుడొక పక్షి కన్నువిచ్చిచూచి చంద్రికాధాళధళ్యమును గాంచి, ప్రభాతకాంతి పుంజముగా భ్రమించి, రెక్కలు విదిర్చి, కలకలారావము గావించుచుండెను. ఆప్రశాంతవాతావరణమున కదియొక్కటియే యంతరాయము.

అట్టి ప్రశాంతమనోజ్ఞ ప్రదేశమున, నొక చలువరాతి తిన్నెపై నిరువురు పురుషు లాసీనులైయుండిరి. ఇరువురునించుమించుగా సమవయస్కులనియే చెప్పవచ్చును. ఇరువురును స్ఫురద్రూపులే. ఇరువురును మనోజ్ఞ వస్త్రాలంకృతులే. ఇరువురును తేజస్సంపన్నులే. స్థూలదృష్టికి వారిరువురు నేకవ్యక్తి యొక్క భిన్నరూపములాయని యనిపింపకపోదు. కాని నిశితముగం బరిశీలించినచో, వారిరూపురేఖా విలాసములందు సాదృశ్యమునకంటె భిన్నత్వమే పరిస్ఫుటము కాగలదు. అందొకనియందు క్షాత్రమగు తేజస్సంపద పుంజీభూతమై యుండెను. ఇంకొకనియందు బ్రాహ్మ్యమగు తేజస్సుట్టిపడుచుండెను. ఒకడు బాలభానుమరీచి జాలములగేరు ముఖవర్చస్సు గలవాడు. ఇంకొకడు చంద్రమః కలా కలాపమును బురుడించు నానన శోభకలవాడు. ఒకడునిబిడనీల జలదమాలికా సదృశమగు కేశరాశికలవాడు. ఇంకొకడు మనోజ్ఞ శిఖామండిత శిరస్కుడు. ఒకడమృతమును హాలహలమును దనగర్భకుహరమున నిముడ్చుకొన్న కలశపాథోరాశి. ఒకడు, శీతలపవిత్రజలః పూరముచే నొప్పారుగాంగలహరి. ఒకని కటిప్రదేశమున సాధుజనరక్షాదక్షము నహితజనభయంకరమునగు నాభీలదీర్ఘ కరవాలము వ్రేలాడుచుండెను.

ఇంకొకనివద్ద నట్టి భయంకరాయుధము లేవియు గానరావు. పాఠక మహాశయా! ఆయిరువురు నెవ్వరో గ్రహించితివా? అందు క్షాత్రతేజస్సంపదగల యాతఁడే రఘునాథుఁడు. రెండవ యాతఁడాతని ప్రియమిత్రుఁడును, శిష్యుఁడునగు యజ్ఞనారాయణ దీక్షితుఁడు.

యజ్ఞనారాయణ దీక్షితుఁడు మహామంత్రులగు గోవింద దీక్షితులువారి కుమారుఁడు. రఘునాథరాయలకంటె యించుక చిన్నవాఁడు. ఈతఁడు రఘునాథునివద్ద కావ్యనాటకాలంకారాదుల నభ్యసించినాఁడు. గోవిందదీక్షితులవారు రఘునాథునకు విద్యాగురువు. ఆయన యనుగ్రహ విశేషముచేతనే, రఘునాథుఁడు సమస్తశాస్త్రపారంగతుఁడైనాఁడు. ఆనాఁడు సంగీత సాహిత్యములందేమి శాస్త్రవైదుష్యమునందేమి రఘునాథుని మించగలవారే కాదు—సరితూఁగువారుకూడ లేరు. రఘునాథుఁడు మరల తన గురుపుత్త్రుని తనంతవానిని గావించినాఁడు. విద్యాపూర్తియైనంతనే, యొకనాఁడు యజ్ఞనారాయణ దీక్షితులు, రఘునాథునకు గురుదక్షిణ నొసంగు నుద్దేశముతో బోయినాఁడు. రఘునాథుఁడాతని యభిప్రాయము నూహించి, ముందుగఁదానే, తనకర్ణాలంకారములగు రత్నఖచిత కుండలములను, వజ్రపదకమును, పాదాంగద కంకణములను, యజ్ఞనారాయణకొసంగి, బహూకరించినాఁడు. గురువుల వలెనే గురుపుత్త్రులును సంభావనార్హులుకదా! వారిరువురకును గల సన్నిహితత్వమంతగాఢమైనది. అంతమనోహరమైనది. అంత నిష్కళంకమైనది.

ఒకింత సేపు వారిరువురు నట్లే మౌనము దాల్చి యుండిరి. అంతట దీక్షితులే యిట్లుపక్రమించినాఁడు.

దీక్షి:— మిత్రమా! ఈరాత్రి నీవు నిద్రింపఁదలఁచు కొనలేదా?

రఘు:— లేదు. జగద్ద్రోహియగు నాచోళగుని సంహరించువరకు, నాకు నిద్రాహారములు రెండును సహ్యములుగా కున్నవి. మరియు సామ్రాజ్యమున కెవ్వఁడు నిజమగు వారసుఁడో నిశ్చితమగు వరకు నాహృదయమునకు శాంతిలేదు. పాపము శ్రీరంగరాయలు విపత్సముద్రమునమునిగి యున్నాఁడు. వేంకటపతిరాయలవారి యంత్యసందేశము సర్వథా నెరవేర్తునని ప్రతిన వట్టిననేను, చేతులు నులుపుకొనుచు నిచ్చటే యున్నాను.

దీక్షి:— ఈదినమున యాచమనాయనింగారి వద్ద నుండి యొకవార్తావహుఁడు వచ్చినట్లు తెలిసినది. అచ్చటి సమాచారము లేమైనఁ దెలిసినవా?

రఘు:— కొంతవరకు తెలిసినవి. పాండ్యతుండీరఘునాథులు చంద్రగిరి కేగినారఁట. వెంకటమ్మగారి సాహాయ్యమున జగ్గరాజు ధనాగారమును దనవశము చేసికొన్నాఁడఁట. వేంకటపతిరాయలవారి యంత్యక్రియల పేరిట పుష్కలదానములు గావించి యాయూరి ప్రజానీకమును గూడఁదన వంక కే త్రిప్పుకొన్నాఁడట. రాచనగరులోని పరిచారకులందరు నాతని కే

నశేవస్త్రులైయుండుటచే, నంతఃపురవార్త లేమియు దెలియనే లేదఁట. పాండ్యగుండీర విభులదుష్ప్రచారమున కంతమే లేదఁట. ఇవియేవార్తలు.

దీక్షి:— అయిన నిప్పుడు కర్తవ్యము ?

రఘు:— అదియు నాయనయే వ్రాసినాఁడు. సైన్యము సర్వసిద్ధమై యుండవలెననియు, నావశ్యకమైనచో, నిరంతర ప్రయాణములు గావించియైనఁ జంద్రగిరికి నేను స్వయముగా రావలెననియు వ్రాసినారు.

దీక్షి:— ఓహో! ఇదియా విషయము. ఈపరిస్థితియంతయుఁజాల విషమముగా నున్నదే. మీనాయనగారింకను శ్రీరంగముననే యున్నారు కదా! వారికీవిషయములన్నియుఁ దెలిసినవా?

రఘు— తెలిసినవి. పాండ్యగుండీరనాథుల ప్రయాణ సన్నాహములుగూర్చి వినినంతనే మీనాయనగారికిపరిస్థితులన్నియు స్పష్టమైనవి. వెంటనే వారు శ్రీరంగమునకేగి, నాయనగారితో ప్రసంగించి నన్నప్పటుననే మరలి రమ్మని యాదేశించినారు. వారియాదేశానుసారమే నేను మరలి వచ్చినాను.

దీక్షి:— చోళగునకింకను నాయుష్కాలము మిగిలియున్నది.

రఘు:— ఏమో—కాని చిద్ఘనానందులను యోగినిగూర్చి నీవెప్పుడైన వినియున్నావా? కావేరీ తీరముననే యాతనియాశ్రమము కలదు.

దీక్షి:—— చిద్ఘనానందములా? అట్టి పేరెప్పుడును వినలేదే? ఎవ్వరో అనామకుఁడైయుండును. ఏమి ? విశేషములేమై న గలవా ?

రఘు:—— (పరధ్యానముగా) విశేషములకేమి లే.

దీక్షి:—— ఏదియో యోజించుచున్నట్లున్నావు. నిజముగా నెవ్వియో విశేషములుండి యుండును. చెప్పకతప్పదు.

రఘు:—— అంతగాఁ జెప్పనలసిన విషయము లేమియును లేవు. ఒక బ్రహ్మచారి చెప్పగా విని యాతని యాశ్రమమునకేనుబోయితిని. కొంతసేపాతనితోఁ బ్రసంగించితిని. ప్రసంగావసరమున నేలకో నామనము సంశయ గ్రస్తమైనది.

దీక్షి:—— ప్రసంగ విషయమేమి ?

రఘు:—— అనేక విషయములు గలవు; కాని చోళగుని గూర్చి ప్రసంగించునప్పుడాతని ముఖవైఖరియు, మాటల చందమును నాయనుమానమునకుఁ గారణములైనవి.

దీక్షి:— ఏమి ? చోళగప్రవర్తనమును సమర్థింపఁ బోయినాఁడా ?

రఘు:—— లేదు; అది సర్వధాఖండించినాడు. కాని యాతని మహిమాదికమును, బహుధాపొగడినాఁడు.

దీక్షి:—— అంతమాత్రమున నాతనిని సందేహింపఁబని లేదు. నిజముగా చోళగు డంతటి మహిమో పేతుఁడేమో!

రఘు:—— నీవాతని మాటలను వినలేదు. అందులకే యిట్లు చెప్పుచున్నావు. ఆయభిప్రాయములు వినుకలి వలననేర్పడిన వనఁగాదు. నిశ్చయముగా నాతనికిని జోశీగునకు నేదియో సంబంధముండియుండును. ఇంతేకాదు. మఱొక విచిత్రసంఘటనముగూడ నాయనుమానమును బలపఱచినది.

దీక్షి:—— ఏమది ?

రఘు:—— ఆయోగియెడ నాకించుకంత యనుమానము జనించినంతనే నేను మరలి పోవయత్నించితిని. అంతట యోగి నన్నొకించుక యాతిథ్యమును గైకొనుమని నిర్బంధించినాఁడు. నేనేమి ప్రత్యుత్తరమీయనాయని యోజించుచుండగా, నాకెదురుగా నున్న ద్వారమున హఠాత్తుగా నొక సుందరి సాక్షాత్కరించి, యాయాతిథ్యము నెంతమాత్రమును స్వీకరింప వలదని హస్తసంజ్ఞచే నన్ను హెచ్చరించి, తృటిలో మాయమైనది. నావైపు తిరిగియుండుటచే యోగి యామెను జూడలేదు.

దీక్షి:—— (విస్మయవిస్ఫారిత నేత్రములతో) అంతట నీవేమిచేసితివి?

రఘు:—— ఏదో తాత్కాలికమగు సాకుజెప్పి, యయ్యాతిథ్యమును నిరాకరించి, వెంటనే యయ్యాశ్రమమును వీడి వచ్చితిని?

దీక్షి:— మంచిపని చేసితివి. నిజముగా నిన్నా పరదేవత యే రక్షించినది. వాఁడెవ్వఁడో మాయావి, గోముఖ వ్యాఘ్రము. నిన్ను వంచించి విసముఁ ద్రావింప నెంచినాఁడు.

రఘు:— నేనట్లు లేచివచ్చుటచే నాతఁడు నన్నొక పిరికి పందయని యనుకొని యుండును.

దీక్షి:— అనుకొనని మ్ము. అచ్చట నీవసహాయుఁడవు. తన బలము నెదిరి బలము నెఱుంగక ప్రవర్తించుట మూర్ఖ లక్షణము గాని వీరలక్షణముగాదు. ఇంతకు నిన్నాతఁడు వీరుని వలె నెదుర్కొనలేదు. బహిరంగముగ ద్వంద్వ యుద్ధమున కాహ్వానింపను లేదు. కేవలము శాంతమూర్తి యగు యోగివలె నటించుచున్న యాతని నీవెట్లెదుర్కొందువు?

రఘు:— నిజమే! నాయెడఁబక్షపాతబుద్ధిగల వారీ ఘట్టమునిట్లే యన్వయింతురు. నాయెడ సానుబూతిలేని వారు ?

దీక్షి:— నీయెడ సానుభూతిలేనివారు నీవుచేయుసర్వ కార్యములకు నపార్థము నే కల్పింతురు. తటస్థులగు వారెవ్వరే యర్థము సెప్పిన నద్దానికే తలయూచుచుందురు. స్వయముగాఁ దామెద్దాని నెవ్విధమున నన్వయింప దొరకొనరు.

రఘు:— కాని యాసుందరి యెవ్వరు? అను నదియే నన్ను వేధించుచున్న ప్రశ్న.

దీక్షి:— దానికి సమాధానము ముందే చెప్పితిని కదా! ఆపర దేవతయే యని.

రఘు:— కాదు కాదు. నిస్సందేహముగా నామె మానవియే.

దీక్షి:— మానవియో దానవియో ఈతర్క వితర్కములతో నాకు పనిలేదు. నాప్రాణ స్నేహితుని ప్రాణములు గాపాడిన యామెనాకు సాక్షాత్పర దేవతయే.

ఇట్లు వారు ప్రసంగించు కొనుచుండగా నెద్దియోసవ్వడి వినవచ్చినది. అనతి దూరముననున్న యయ్యారామ ద్వారమున రాజభటులెవ్వరినో యడ్డగించు చున్నట్లు కేకలు వినవచ్చినవి. రఘునాథునకొక స్త్రీయాక్రందన ధ్వనియు వినవచ్చినది. ఆతనికావిషయమేమో తెలిసికొనవలెనను కుతుకము జనించినది.

రఘు:— ఎవడురా అక్కడ?

అనతిదూరమున చేతులు మోడ్చి నిలిచియున్న యొక భటు డేతెంచినాడు.

భటు:— చిత్తము ప్రభూ! ఆజ్ఞ.

రఘు:— ఆరామ ముఖద్వారమునుండి వినవచ్చు నా కేకల నాలించితివికదా! కారణమేమో తెలిసికొని త్వరగా రమ్ము.

భటుడుత్వరితగతి నేగి, నిమిషములో తిరిగివచ్చినాడు.

భటు:— ఏమియునులేదు ప్రభూ! ఎవ్వరో యొకపిచ్చిది ఈనాడే యున్నగరమున కేతెంచినది. ఇప్పుడారామములో

బ్రవేశింప యత్నించు చున్నది. రాతిరిరెండుజాములు గడచిన పిదప వీథులలో నెవ్వరును సంచరింపరాదని మహామంత్రుల యాజ్ఞ. అట్లు సంచరించువారిని బట్టి బంధింపవలెననియు నాజ్ఞ కలదు. కావుననే రాజభటులామె నదలించుచున్నారు. మరియునీయుద్యానవనము గూడ కేవలాంతః పురమునకు సంబంధించినది. ఒరులిందు కాలిడ రాదను రాజశాసనము ముందే కలదు.

రఘు:— ఆమె యిందేల ప్రవేశింప యత్నించుచున్నది. అందును నిట్టియర్ధరాత్రమున.

భటు:— ఆమె తిమ్ము దర్శింపఁ గోరుచున్నది. పగలంత యుఁదాము రాజకార్య నిమగ్నులైయుండుటచే నామెకు తమ దర్శనము లభింప లేదఁట. తమరిప్పుడిచ్చటనున్నారని యెట్లో గ్రహించినట్లున్నది. ప్రభువులను దర్శింపనే తెంచుచుండగనే భటులడ్డగించినారు.

దీక్షి:— అడ్డగింపగా నామె మరలి పోలేదా?

భటు: లేదు. వారితో వాదించుచున్నది.

దీక్షి:— ఏమని?

భటుఁడించుక సంకోచింప సాగెను.

భటు:— తంజాపుర ప్రభువు లనాథులపాలిటి కల్ప వృక్షములని వినియున్నాను. ఇప్పుడామాట వట్టినేతిబీరకాయ యే యైనది. అని యనుచున్నది.

రఘు:— శీఘ్రముగా నామెను మా సన్నిధికి గొని రమ్మనుము. పొమ్ము.

భటుఁడు చిత్తమని పఱువు నెట్టినాఁడు. కొలదిసేపటిలోనే ఆమె రాజసాన్నిధ్యమున నధో ముఖియై నిలిచియున్నది. ఇరు వంకల భటులు, నమ్రులై యుండిరి.

రఘు:— అమ్మా! నీవెవ్వరు? ఈ నీపుత్రునకేమి యాజ్ఞ? చేతులు కట్టుకొని చేసెదను. సందేహము వీడి తెల్పుము తల్లీ!

పొంగి పొరలి వచ్చుదుఃఖము నామె యాపుకొనలేక వెక్కి వెక్కి యేడ్వసాగినది. కాని రఘునాథుని యనునయ వాక్యములచే నొకింతసేపటికి కుదుట పడినది.

స్త్రీ:— ప్రభూ! నేను సింహళ ద్వీపాధిపతి భార్యను.

ఈ మాటలెట్లో ఆమె నోటి వెంబడి వచ్చినవి. ఇంక నామె మారుమాట పల్కలేక భోరునని యేడ్చుచు నందే కూలబడి పోయినది. రఘునాథుఁడు నిశ్చేష్టుఁడైనాఁడు. నిర్విణ్ణుఁడైనాఁడు.

రఘు:— ఏమిది? సింహళేశ్వరియా? నేను జాగ్రదవస్థ యందే యున్నానా? లేక కలగనుచున్నానా?

స్త్రీ:— కలకాదు; కల్లకాదు ప్రభూ! నేను సింహళేంద్రుని భార్యనే. దురదృష్టవశమున నిట్టియవస్థను బొందితిని.

రఘు:— అమ్మా! నీయుదంతమంతయు నామూలాగ్రముగ నెఱింగింపుము.

స్త్రీ:— ఏమని చెప్పుదును? కొలది కాలము క్రిందట బుడతకీచుల రాయబారియొకఁడు నాభర్త వద్దకే తెంచి, సింహళమున వర్తకము చేసికొనుటకనుజ్ఞ నొసంగ వేడినాఁడు. నాభర్తయు, నమాయికముగా వాని మాటలను నమ్మి యనుజ్ఞయిచ్చినారు. తరువాత వారు మాయూర నొక వర్తకస్థానమును నిర్మించికొనిరి. ఆబుడతకీచుల నాయకునకు, మావారికిని గొలది కాలములోనే ప్రబల స్నేహమేర్పడినది. కల్లకపటము తెలియంగని నాభర్త యాతనికి మారాజ్యమునకు సంబంధించిన రహస్య విషయములన్నియుఁ జెప్పినారు. నిజముగా వారాయూరు వర్తకమునకై రాలేదు. మారాజ్యమునే కబళింప నే తెంచిరి. వర్తకులను పేర నోడలలో సిపాయీలు వచ్చిరి. అమ్మకపు దినుసులను పేర నాయుధ సామగ్రి వచ్చినది. ఈమోసమేమియు గ్రహింపని మేము నిశ్చింతగా మాకోటలో నిదురించుచుండగా నొకనాటి రాత్రి వారు మాకోట ముట్టడించిరి. మేము కేవల మసహాయులము. అసన్నద్ధులము. ఉపరివారికి మాకోట మర్మములన్నియుఁ దెలియును. కావునఁ గోట వారివశమగుట కెంతయో కాలము పట్టలేదు. అదృష్టవశమున నాభర్త వారికి కోట రహస్య ద్వారమును మాత్రము చూపలేదు. అంతట చేయునది లేక కతిపయ పరివార సమేతులమై మేమా రహస్య ద్వారమున ...టపడి ప్రాణములు దక్కించుకొంటిమి. ఒక యోడను మాత్రమెట్టెటో సంపాదించుకొని సముద్రమును తరించి ;; తంజాపుర ప్రభువులకును తమకును వంశ పారంపర్యమగు రమ్మనుమ ...నుబంధము కలదనియు, వారిసాహాయ్యమున శత్రునాశ

ముగావించి రాజ్యమును దిరిగి సంపాదింప గలననియు, నాభర్త నాకుఁదఱచు చెప్పుచుండెడివారు,

రఘు:— అవును. మేమిపువరము నాబాల్య మిత్రులము సింహళేశ్వరు లిప్పుడెచ్చట నున్నారు ?

స్త్రీ:— ఆవిషయమే చెప్పనున్నాను. సముద్రతీరమును జేరినను మాకు శత్రుబాధ తప్పలేదు. వారుమమ్ము వెన్నాడియే వచ్చు చుండిరి. అంతట మేము మారువేషములు వైచుకొని, తంజాపురి జేర నేతెంచు చుంటిమి. శత్రువులఁబారిఁబడకుండుటకై మేము దినమున కొక్కొక్క మార్గమునఁ బయనము సాగించు చుంటిమి. కాని మమ్ము దుర్విధి వెన్నాడుచునే యున్నది. ఒకనాడు మేమొక యటవీమార్గమునఁ బోవుచుండగా, నాకసమంతయు మేఘావృతమైనది. చూపుల జంఘాప్రభంజనము చెల రేగినది. కారుచీకటులు గ్రమ్మినవి. ఫెళఫెళార్భటులతోఁ జెట్లు విరిగినేలఁబడఁ జొచ్చినవి. హోరుమను గాలి వీచు చుండుటచే నొకరిమాట యొకరికి వినవచ్చుట లేదు. కుంభవృష్టిగురియఁ జొచ్చినది. అట్టిసమయమున గూడ నా నాథుఁడు తన సహజ ధైర్యమును వీడలేదు. అనతిదూరముననే యొక కొండగుహాకలదనియు నచ్చటికి కెట్లైనఁ బోయినచో నింక నపాయ శంక లేదనియుఁ జెప్పి, నాకొకచేయి నూతగానిచ్చి, రెండవ చేతితో మార్గమున కడ్డుగానున్న కంటకలతా సంతతుల దొలగించు కొనుచు నాముందు నడచు చుండిరి. ఎట్లో మహా కష్టముపై నాగుహా చేరుకొంటిమి. కాని నేనా జడివానలోఁ దడిసి యుండుటచే, వడ వడ వణక జొచ్చితిని. అంతలో వాన

యు వెలసినది. చలిగాలి మాత్రము జోరుగా విసర సాగినది. నాయవస్థఁగాంచి నానాథుఁడు జాలిగొని, గుహాముఖమున కేగి యిటునటుఁబరిశీలింపగా, నసతి దూరమున నేదియో వెలుగు గానిపించినది. ఆకాంతిఁగాంచినంతనే యదిమనుష్య నివాసమై యుండుననియు, నందున్నవారు చలి కాగుటకై య గ్నిని జ్వలింపఁజేసి యుందురనియు, నక్కాంతి పుంజ మయ్యగ్ని సముత్థితమేయనియు వారు భావించిరి. నాకావిషయమంత యుఁజెప్పి, వెంటనే యా వెలుగున్నవైపు నడువ నాగిరి. నేనెం తవలదని వారించినను వినరైరి. ఏదుర్ముహూర్తమున నన్నుంచు వీడి పోయిరో యిప్పటికిని వారి దర్శన భాగ్యము నాకు మరి కలుగలేదు. నేనా గుహాంతరమున నెంతిసేపట్లు వేచియుంటినో సరిగాఁజెప్పఁజాలను. ఎంతకును వారు రాకుండుటచే, గుహ యీవలికి వచ్చి చూచితిని. ఆవెలుగుదెస గానరాలేదు, అంత యునంధకారబంధురము. గీమనికీచురాళ్లురొద సేయుచుం డెను. నక్కలు కూయుచుండెను. నాకేమి చేయుటకుఁబాలు పోలేదు. ఒకమారు వారినన్వేషించుకొనుచుఁ నాయంధకార మునఁ బోవ బుద్ధిపొడమినది. కాని వారు తిరిగి వత్తురేమో! అప్పుడు నన్నిచటఁగానకున్నచో నన్నన్వేషించుచు వారెందుఁబో వుదురో! అప్పుడొకరియునికియింకొకరికిఁ దెలియక, పలుపెతలకు లోనుగావలసివచ్చును గదా కావున నిందే వేచియుండుట యుత్తమము—అని వెంటనే యింకొక యూహా పొడమినది. అదియే సరియైన యూహగానెంచి నేనందే నిలిచియుంటిని. అంతటఁదూరుపు తెల్లవారినది. నా నాథుఁడప్పటికిని తిరిగి

రాలేదు? ఇంకనెందుకు మసలనేలయని, యయ్యరణ్యమున వారిని వెదకుకొనుచు బయలుదేరితిని. ఎందును వారిజాడ కానరాలేదు. ఆకటిచే నటమటించుచు నొకగొల్లని సాహాయ్యమున నీయూరు చేరితిని. ఇన్ని కష్టములకు లోనైనను, మొండిప్రాణము నన్నేలకో పీడకున్నది. నాజీవిత సర్వస్వమునకే దూరమైతిని. వారెందున్నారో? ఏమైనారో?

దుఃఖావేగమున నామె వల వల యేడ్వసాగినది. ధీరుడయ్యు రఘునాథుఁడు కరుణార్ద్రహృదయుఁడు. ఒరులకష్టములఁజూచి యోర్వజాలఁడు. అందును నీవిషయము తనప్రాణమిత్రునకు సంబంధించినది. ఆతని కన్నులుగూడ నించుక చెమ్మగిల్లినవి. కాని యంతలోనే ధైర్యమును వహించి యామెనోదార్చుచు నిట్లుపలికినాఁడు.

రఘు:— అమ్మా! నీవింక విచారింపకుము. నీకష్టములన్నియు గట్టెక్కినవనియే తలంపుము. ఇప్పుడే, ఈముహూర్తముననే, నీభర్త జాడలరయుటకై, తగినవారినియోగించెదను. అచిరకాలముననే, సుఖమైయున్న నీభర్తను నీవు చూడగలవు. మఱియు మిత్రద్రోహమునకుఁ బాల్పడిన బుడతకీచులపీచ మడంచి మీరాజ్యమును మీకిప్పింతునని యిదే మాకుల దేవత సాక్షిగాఁబ్రతిన గైకొనుచున్నాను.

అప్పుడు రఘునాథుని ముఖమండలమున నత్యుజ్వల తేజఃపుంజము తాండవించినది. కరుణారస భరితములగు నాతని నేత్రకమలము లరుణారుణకాంతుల నుద్దీప్తములైనవి. కాని క్షణకాలములోనే యాతని ముఖము మరలఁబ్రసన్నాకృతి

వహించినది. అంతట నాతఁడు సగౌరవముగ సింహాళేశ్వరినంతః పురమున కనిపి యామెకునుచితోపచారము లొనర్పఁదగు వారిని నియోగించి, దీక్షితులతోఁదన ప్రాసాదమున కేగినాఁడు.

నాలుగవ ప్రకరణము.

సమయము నిశీథము. రోదసీకుహరమంతయు గాఢాంధకారబంధురమై యుండెను. ఆకసమంతయు నిబిడ నీరంధ్రజలధరమాలికాలంకృతమై యుండెను. అప్పుడప్పుడొక్క తటిల్లత మాత్రము తళుక్కుమని మెఱసి యంతలోనే యంతరించుచుండెను. హోరుమని చలిగాలి వీవసాగెను.

అది చంద్రగిరిలోని రాజప్రాసాదము. ప్రబల ప్రభంజన వేగమున నాకోట గోడలపైనున్న దీపములన్నియు నారిపోయినవి ప్రాసాదాంతర్భాగమున మాత్రము కొన్ని దీప కళికలు మినుకు మినుకు కాంతుల నీనుచున్నవి. ప్రాసాద రాజము కాలపురుషుని కరాళ వదన గహ్వరమువోలె భయదమై గన్పట్టుచుండెను. అట్టి భయంకర నిశీథమున నెవ్వరు మేల్కనియుందురు? చంద్రగిరి యంతయు మాటుమణగియుండెను. క్రూరాభీలవన్య మృగములు గూడ గిరి గుహాంతరముల నడంగియున్న యన్నిశీథమున నెవ్వరా రాజప్రాసాదమున సంచరించువారు? నల్లని ముసుగులు ధరించి, మెల్ల మెల్లగా పిల్లియడుగులు వేసికొనుచుఁ బోవుచున్నారు. చోరులా యేమి ? కాదు కాదు వారిచేతులలో భయంకర కరవాల

ములు మెఱయుచున్న వే! మహావీరులా? అయిన ముఖములకు మసి పూసుకొననేల? నీలి ముసుంగు లేల? నిశ్చయముగా వీరర్థ రాత్రిమున నెద్దియో ఘోర కార్యము గావింపనేగు చున్నారు. అయ్యయ్యో! రాజప్రాసాదమున నందరును గాఢ నిద్రాపర వశులై యున్నారే! ఈనరరూప రాక్షసులు వారినందరను సంహరింపరు కదా! నేడో రేపో సింహాసన మధిరోహింపనున్న శ్రీరంగరాయలు, సపత్నీ పుత్ర బాంధవముగ నిందే నిదురించుచున్నాఁడే. ఈహత్యా ప్రయత్నమంతయు వారికొఱకై కాదు కదా! ఏమో! రాజకీయపరిస్థితులన్నియు నుల్లోల కల్లోలములై యున్నవి. ఎప్పుడెట్టియత్యాచారములు జరిగినను నాశ్చర్య పడవలసిన యవసరము లేదు. అందును శ్రీరంగ రాయలకు జగ్గరాజాదులగు మహాశత్రువు లనేకులు గలరు. ఆతని యనుపుల గ్రసియింపఁ గాలభుజంగివలె వెంకటమ్మ యంతఃపురమునసే గాచియున్నది. ఇంతకు శ్రీరంగరాయల కవి మంచిరోజులు కావు.

అయ్యయ్యో! అది యేమి? ఆకావలిగాయువారా ఘోరహంతకులకు వంగి వంగి సలాములు సేయుచుఁ దోవచూపుచున్నారే! ఎంతద్రోహము! ఔను. ఇదియంతయు లక్ష్మీప్రభావము. ప్రపంచము నందలి సకలానర్థములకును మూలము ధనము. వానలోఁ దడువని వాఁడును, ధనవాంఛకు లోను గాని వాఁడును లేఁడు. కాని యింతటి స్వామి ద్రోహమా?

పాఠక మహాశయా! హంతకులు మువ్వురు అభ్యంతర మందిరమునఁ బ్రవేశించిరి. వారిననుసరింతము రమ్ము. అదిగో

వారిలో వాకెగ్గిదియో ప్రసంగించు కొనుచున్నారు. సావధాన ముగ నాలింపుము.

"జగ్గారాజా! మీరందరు చచ్చినవారివలె పడియున్నారు. మహారాజులుంగారిచ్చిన మందును ప్రయోగించి నావామేమి?."

జగ్గ:— సరి సరి; ఇంకను ప్రయోగించితివా చూచుచు గుచుంటివే? మహా ప్రయత్నము మీద మళయాళ మాంత్రికుని కడనుండి, కృష్ణభూపతులా యోషధిని సంగ్రహించి నాకను గటాక్షించిరి కదా! దానిని వెంటనే ప్రయోగించి కార్యమును సానుకూలము గావించుకొనక మీనమేషములు లెక్కించుచుండుటకు నేనేమి మూర్ఖుడనా? భైరవా! నీవేమనుకొనుచున్నావో? జగ్గరాజలిగిన జగత్రయమ్మును గంపింప వలసినదే. నీవే మందువు కరాళా?

కరా:— నేనేమందును. నిస్సందేహముగ నీవు రావణుండవే. మరియు నీవధికుడవేమో! రావణుండు మాత్రమింతవరిని హత్యచేసినాడా?

భై:— ఈతడు చెఱచినంతమంది స్త్రీలను చెఱచినాడా?

జగ్గ:— మరి మీరో? మీరెవ్వరు? మారీచసుబాహులా?

కరా: ఈపోల్కి బాగుగనే యున్నది. కాని దేవాంతక నరాంతకులన్నచో

భై:— మరియు బాగుండును

జగ్గ: మనమందరము నరాంతకులమే.

భై: కాని రావణాదులగు రాక్షసులందరు రఘువీరుని చేతిలో ఘడిసినారు.

జగ్గ: (తుళ్ళిపడి) ఏమి? రఘువీరుఁడా? ఎక్కడ?

కరా: (నవ్వుచు) ఏమిట్లు తుళ్ళిపడుచున్నావు. జగ్గ రాజు పేరు వినినంతనే జగత్త్రయము కంపించు నంటివే. ఇంత లోనే భయకంపమా?

జగ్గ: (సర్దుకొని) ఆ ఏమియును లేదు ఏమో పర ధ్యానముగా నుండి యిట్లయితిని. (మీసముపై చేయివైచి) భయ కంపము లనునవి జగ్గరాజు పరిసరముల నుండజాలవు.

కరా: కాని మిత్రమా! నేనెన్నో హత్యల గావించి నాను. కాని యిందరి నొక్కమారు చంపలేదు. ఇట్టి యసహా యకుల నిద్రా పరవశుల, నెన్నడు హత్య గావింపలేదు. నా హృదయమేలకో దడదడ కొట్టుకొను చున్నది.

భైర: నాకునట్లే యున్నది. ఇట్టి హత్యాకాండము నెవ్వరు నిర్వహింపఁగలరు?

జగ్గ: (వెడనవ్వునవ్వి) జగ్గరాజు మూర్ఖుఁడుకాఁడు. ఆతని యూహ లెన్నఁడు నపోహలుకాలేదు. నేనిట్లగునని ముందే యోజించితిని. ఇదిగో! అమృతము (సారాయముతో నిండిన యొక పాత్రమును జూపుచు) దీనిని ద్రావుఁడు. మీ శంకాతంకము లంతరించును. హృదయ గ్రంథులకు బలము సేకూరును. చిత్తమునకు ధైర్యస్థైర్యములు సమకూడును.

కరా: (తేరిచూచి) సారాయమా! నెట్టి జగ్గరాజా! నేమది చవిచూడకయే, యిట్టిసాహస కృత్యమును గావింప నే నెంచితి మనుకొంటివా? మా ముఖవాసనయు గ్రహింపలేవా?

జగ్గ: (గంభీరముగ) జగ్గరాజు వెంగలి కాడు. మీరు మద్యమును గ్రోలియే వచ్చినారని గ్రహింపనివాడుగాడు. కాని యీ మద్యము నట్టిదే యనుకొంటివా? ఇది సీమలో తయారైన సారాయము. అందును నత్యుత్తమము. ఇది సేవించిన వారికిఁ జీకు చింతలుండవు. ఎంతటి ఘోరకార్యము నాచరించు నప్పుడు గూడ జిత్తస్థైర్యముసడలదు. వేయేల...మనవంటి వారికిది యమృత రసాయనమే! రండు సేవింతము.

భై: ఈలోగా వీరు మేల్కొనరు కదా!

జగ్గ: మేల్కొనుటయా? అది కలలోని మాట. ఇట్లే యుంచినను వీరు తెల్లవారువరకు మేల్కొనలేరు.

కరా: ఏమి యోషధి? జగ్గరాజా! దానినెట్లు ప్రయోగించితివో మాకించుక చెప్పరాదా?

భైర: మాదగ్గర నేనా నీ దాపఱికము.

జగ్గ: లేదు లేదు దాపఱికము లేదు. నేనా విషయమును గూర్చి చెప్పఁబోవు చుండగనే మీరు నన్నడిగితిరి. ఆ ప్రక్రియ యత్యల్ప కాలములోనే ముగియునది; ప్రయోగమును నతిసుకరమే. ఆ యోషధి నగ్నిలో వైచిననది నలుదెసలఁ బొగఁజిమ్మును. ఆ ధూమ మాఘ్రాణించినవారు నిమేషకాలములోనే గాఢ మూర్ఛాపరవశులగుదురు. అటు మూర్ఛలో

మునిగి నాలుగు ఘామములుందురు. ఈరాత్రి, వీరందరు నిద్రిం చిన తరువాత నీమందిరముననే యయ్యోషధిని బ్రయోగించి నస్తేర్పాటు చేసినాను. దాని ప్రభావమెట్టిదో మీరు కన్ను లార చూచుచున్నారు కదా? మరియొక యాశ్చర్యకరమగు విషయము. దీనిని బ్రయోగించుటకై నియోగింపఁబడినవాఁడు, నిప్పాలో నోషధిని బడవైచిన యుత్తరక్షణముననే ఆ ప్రదేశ మును వీడి పస్సాలెట్టుచు నీవలికి వచ్చినాఁడు. కాని యాతఁడు గూడ నింకంతసేపు పరాకుగానే యున్నాఁడు.

కరా: ఈభవనమునకు నలువంకల నరమైలు దూర ములో నింళ్లు లేవు కావున సరిపోయినది. లేకున్న వారిపనియుఁ గుఁయుక్కే.

అంతట జగ్గరాజు మూఁకుపాత్రములనుదీసి సారాయమును బోసినాఁడు. అది తీవ్రవాసనల నలుదెసల జిమ్మసాగినది. దాని తైక్ష్ణ్యమును బ్రశంసించుకొనుచు నాముప్పురు నాసారాయ మును గ్రోలిరి. మధ్య మధ్య రుచికరములగు నంజుళ్లుగూడ నారగించిరి. ఒకింతసేపునకే వారి యుత్సాహము మిన్ను ముట్టి నది. భూతావేశము నందిన వారివలె తూఁగుచువారు కరవాల ముల గ్రహియించిరి.

కరా: జగ్గరాజా! దీపము నార్పివేయుము. ప్రసన్న మధురములగు వీరి ముఖవిలాసములను గాంచుచు వీరిని సంహా రింపఁజాలము.

జగ్గ: (వెడనవ్వునవ్వి) ఇంతేనా నీ ధైర్యము! ఇదిగో చూడుము. (తళ తళ లాడునొక బాకుతీసి శ్రీరంగరాయలను దనలావుకొలది పొడుచును. చివ్వుమని రక్తముపైకి చిమ్మును. జగ్గరాజు ముఖము, చేతులు రక్తపూరితములగును. రాయల నోటమాటయైన వెలువడలేదు.)

కరా: నీవునిజముగా రాక్షసుఁడవు. పచ్చినెత్తురు దాగు భయంకర శార్దూలమవు.

జగ్గ: ఔను నేనట్టివాఁడనే. కాని నాశత్రువులకు మాత్రమే. నామిత్రబృందమునకు నేనమర తరువును.

భై: జగ్గరాజా! దీపమార్పవా?

జగ్గ: ఆర్పను.

భైర: ఏల?

జగ్గ: మరణావసరమున స్రవించు వీరి రక్తమును నేను కన్నులార చూడవలయును. అప్పటికిగాని వీరిపై నాకున్న కసి తీరదు. (రంగరాయల మెడ నటు నిటు బొంగరమువలె త్రిప్పి ఎడమ కాలితో నొక తాపుతన్నెను) చూడుము ఈపంద రేపు సింహాసనము నధిరోహించునఁట. వెలుగోంటివారు వీనికి సాహాయ్యముగావింతురఁట. తంజాపురమువారు శ్వేతచ్ఛత్రమును బట్టుదురఁట. మూర్ఖులు వట్టిమూర్ఖులు. (మీసముపైచేయి వైచి) జగ్గరాజలిగిన...

కరా:— జగత్త్రయమును గంపింప వలసినదే.

భైర:— జగ్గరాజా! నీవువీరాధివీరుల నధిక్షేపించుట పాడిగాదు. నీవి కెందరిని జంపినను నీవొక హంతకమాత్రుడవే. వీరుఁడ వెన్నటికిని గావు. ద్వంద్వయుద్ధముననో సంకుల సమరముననో ఒక్కని సంహరింపుము. పరాజితుని గావింపుము. నిన్ను లోకమంతయుఁ బోటుమాసిసిగా నెన్నుదురు.

జగ్గ:— మీరు మాటలలోనే కాలక్షేపము సేయుచున్నారు గాని యిప్పటి కొక్కనిగూడ చంపలేదు. ఈధర్మపన్నముల కేమి. రేపు లక్ష చెప్పికొందము. కాలమతిక్రమించుచున్నది. త్వరపడుడు.

భైర:— అమాయికములగు వీరి ముఖములను వీక్షించినచో నాకు జాలి కలుగుచున్నది.

జగ్గ:— మిత్రమా! నీవు మరల మొదటికే వచ్చుచున్నావు. నీమస్తిష్కముపై నింకను మద్యము పని చేసినట్లు లేదు. రండు మీరిద్దరు నీ మద్యమును గ్రోలుడు.

ఇట్లతి భీషణంబైన సైన్యముతో రఘునాథరాయలు, నలసంవత్సరాషాఢ శుద్ధ పంచమీ దివసమున, దిగ్విజయ యాత్రఁ గావింప నారంభించెను. సైన్యము నిద్రాహారములు మాని నిరంతర ప్రయాణములు సాగించుచుండెను. ఇట్లతి త్వరిత గతిఁ బయనము సేయుటలో రఘునాథునకొక ప్రయోజనము గలదు. బుడతకీచుల సైన్యము ద్విధావిభజింపఁ బడియున్నది. అందొకటి దేవికోటను రక్షించుచున్నది. ఇంకొకటి జాఫ్నా

కోటను గాపాడుచున్నది. పాండ్య తుంజీరాధిపతుల సైన్యములును జగ్గరాజు సైన్యము నేకమై చంద్రగిరియందున్నవి. ఈ మూడు స్థలముల యందున్న సైన్యములు నొక్కచో కలిసినయెడల, శత్రువు లజయ్యులగుదురు. కావున వారు కలియకుండగనే, ఎచ్చటివారి నచ్చటనే యోడించుట సుకరమని రఘునాథుని యూహ. అందులకే సైన్యములు హుటాహుటిని బయనము సాగించినవి. క్రమక్రమముగా వారు కావేరీ సాగర సంగమ ప్రవేశమును చేరిరి. ఉత్తుంగ తరంగ సంఘములతో సముద్రము మహాభయంకరముగ నుండెను. కాని, రఘునాథరాయలకు ఇట్టి ఆటంకములొక లెక్కలోనివి కావు. ఆతడు వెనుకంజ వేయలేదు. నిశితబుద్ధియగుటచే నాతనికి సదుపాయ మొక్కటి యప్పుడే స్ఫురించినది. పడవల వంతెనకట్టి సముద్రతరణము గావించుట సుకరమని యాతడూహించినాడు; ఆ యూహయే ప్రశస్తమని పలుగురు నామోదించిరి. వెంటనే పడవలు సిద్ధమైనవి. సైనికు లందరు సముద్రతరణము గావించిరి. రఘునాథరాయలు మాత్రము తన పట్టపేన్గునెక్కియే సముద్రమును దాటినాడు. మధ్యేమార్గమున వీరి కంతరాయము గల్పింప చోళగుడు యత్నించినాడు. కాని రాయల సైన్యధాటికి, ఆ దుండగీండ్రు నిలువలేకపోయిరి. క్రమక్రమముగా సేనలన్నియు, చోళగుడున్న దీవిని సమీపించినవి. అచట పోర్చుగీసువారు కొన్ని ఫిరంగుల నమర్చియుండిరి. రఘునాథుని సైన్యము నతిదూరమున నుండగనే ఆయంత్రములు అగ్నిగోళముల జిమ్మసాగినవి. పిడుగులవలె బెడిదమ్మలైన ఆగోళముల ధాటికాగలేక రఘునాథుని సైన్యములో

కొందరు మరణించిరి. కాని రాయలు మిక్కుటమగు ప్రోత్సాహము నొసంగి చెదరిన సైన్యముల కుదురు పరచుకొని మహా వేగముతో నాప్రదేశము నధిగమించినాడు. మరియు గొన్ని ఫిరంగులను గూడ గైవశము జేసికొన్నాడు. కోటవెలుపలనున్న చోళగుని సైన్యమంతయు నించుమించుగ నశించినది. కొలది మంది మాత్రమీవార్తను చోళగున కెరింగించుటకై మిగిలి యుండిరి. వారాకార్యమును నిర్వహించుటలో నెట్టి యశ్రద్ధయు జూపలేదు. పలాయన మంత్రమును బఠించుటలోఁ వారగ్రగాములు.

మరునాడు రఘునాథరాయల సైన్యము దేవికోటను జుట్టుముట్టినది. కాని ఏమి ప్రయోజనము; ఆకోట శత్రుదుర్భేధ్యమైయుండెను. ఆకోటగోడలు కేవలముమట్టితోనిర్మింపబడినవే కాని అవి ఇనుప గోడలకంటె బలీయములై యున్నవి. అయినను అది నట్టిమట్టియా? చింతయుంబలి జిగురుతో బిగిసియున్న యొండుమట్టి. ఫిరంగులు పేల్చినచో నందుండి యొక్కపెల్ల వ్రాలునేగాని గోడ బీటవైన నీయదు. ఇంకేమి చేయవలయును! ఆకోట తలుపులయోనిర్మితములు. వాని పగులగొట్ట బ్రహ్మ తరముగాదు. సైనికులు కోటగోడలపైకెగబ్రాక యత్నించిరి. కాని అందును వారు సఫలమనోరథులు కాలేదు. చోళగుని భటులు సలసల గ్రాగుచున్న నూనియను బోసియు తప్తాంగార ములను విరజిమ్మియు, కరకురాళ్లను బడద్రోసియు నిశితభల్లములతో బొడిచియు రఘునాథుని సైన్యముల నొప్పించుచుండిరి. రాయలకేమిచేయుటకును దోచుటలేదు. అతనిమహాప్రయత్నము

పునాదులలోనే కూలిపోవునేమో యను సందేహము అతని హృదయక్షేత్రమున నంకురించినది. భైరవానుగ్రహమున ననన్యలబ్ధములగు వరములు వడసిన చోళగుని సంహరించుట మనుష్య మాత్రుల కలవిగాని పనియని యాతఁడొకమారూహించును. ఒకమారు పురుషప్రయత్నమున కసాధ్యమేమున్నదని సమాధానపడును. దుర్నీతులకే దైవమేల సాహాయ్యము చేయవలెనని ఒకమారు దైవమును దూరును. ఎన్ని అంతరాయములు సంభవించినను ధర్మమే జయించి తీరునను పెద్దల వాక్యము స్మరణకురాగా మరల ధైర్యమవలంబించును. ఇట్లు పరిపరివిధముల నూహించి, యూహించి రఘునాథుఁడొక స్థిరనిశ్చయమునకువచ్చినాఁడు. తనయేలిక సామియగు శ్రీరామచంద్రునకొకనమస్కారము గావించి, "రేపు సాయంసమయమగుసరికి నేను చోళగుని సంహరింపలేకున్నచో సాయుధముగ నగ్నిప్రవేశమొనర్తును. నీ శ్రీపాదములయాన" అని, భీషణమగు ప్రతిన వట్టినాఁడు. క్షణకాలములో నాప్రతిజ్ఞావిషయము సైన్యమంతటను బ్రాకినది. సేనాసమూహమున నొక మహాకోలాహలము జనించినది. ఎవరినోట విన్నను నీప్రతిజ్ఞావాక్యములే వినవచ్చుచుండెను. సాహాయ్యము కావింపవచ్చిన నేటిపీరులందరు సంభ్రమాకులిత మనస్కులగు చుండిరి. ఎవ్వరికినేమియు బాలుపోవుటలేదు. ఇంత దుర్భేద్యమగు దుర్గమింత త్వరలో వశమగుట సంభావ్యమాయని కొందరు యోజించుచుండిరి. ఏమైననేమి? తుదకందరు నొక్కటే స్థిరనిశ్చయమునకు వచ్చిరి. "మరునాడాహవరంగమున విజయలక్ష్మినైనఁ జేపట్ట వలయును. లేకున్న

వీరస్వర్గమైన నలంకరింపవలయును, అను వాక్యములే ప్రతిసైనికుని నోటను వినవచ్చుచుండెను. బిరుదుమగలందరు రఘునాథ ప్రాణరక్షణమునకై తమ యసువుల నర్పింప సర్వసంసిద్ధులై యుండిరి. కాని యెందరెన్ని నిశ్చయములకు వచ్చినను కోట స్వాధీనమగు వెరవుమాత్రము గోచరింపదాయెను.

ఆనాటిరాత్రి రఘునాథరాయలొంటరిగఁదన గుడారమున శయనించి యుండెను. ఆతఁడెంతగాఁ బ్రయత్నించినను కూర్కురాదాయెను. తరంగములవలె నాలోచనలొకదాని వెన్కనొకొక్కటివచ్చి యాతని మస్తిష్కమును బాధచేయుచుండెను. ఉన్నట్లుండి యాతఁడు శయ్యవీడి యీవలకు వచ్చినాఁడు. ఆకసము వినీలస్వచ్ఛమైయున్నది. కాని చంద్రుడప్పటికే యస్తశిఖరిమాటున కేగినాఁడు. దూరమునుండి సముద్రనిర్ఘోషము వినవచ్చుచుండెను. గాలి చల్లగావీచుచుండెను. ఆతఁడొక్కనిట్టూర్పు విడిచినాఁడు. తన హృదయాధినాథుఁడు, తన యేలికసామి, శ్రీరామచంద్రుడే విశ్వరూపమును ధరించి తనకు సాక్షాత్కరించినాఁడా? అదిగో! స్వామి శత్రుసంహారమునకు గావింప ధనుష్టంకారముఁ గావించుచున్నాఁడు. లేకున్న నాగంభీరసనాద మెచ్చటినుండివచ్చును. అవి నక్షత్రములా? కావు కావు. నాసామి నర్చించుటకై యమరులు సేకరించిన యనర్ఘమణిగణములు; ఆమ్లానసురభిళమందారసుమమంజరులు. కాకున్న నీనక్షత్రములకింతటి కాంతి యెక్కడిది? ఇంతటి మనోజ్ఞతయెక్కడిది. ననుగన్న తండ్రి, నాముంగిటి పెన్నిధానము, ననుబ్రోచు వేల్పు

నాకు సాక్షాత్కరించినాఁడు. తన కృపాళుత్వమును బ్రకటించినాఁడు. ధన్యము. నాజీవితము ధన్యము "ఈతుదిమాటలించుక స్పష్టముగా రఘునాథుడుచ్చరించినాఁడు. "మహాభాగా! మీజీవితమెప్పుడును ధన్యమే." అనువాక్యము మంద్రగంభీరమగు వల్లకీనిస్వనమువోలె, రఘునాథుని కర్ణకుహరములఁబడినది. భక్తి పులకితగాత్రుఁడై, తన్నుమరచి, విశ్వమునే మరచి, కేవల శ్రీరామచంద్ర పాదారవింద ధ్యానాధీనమనస్కుఁడై యున్నరాయఁడామాటలు వినినంతనే కన్నులు విచ్చినాఁడు. చిట్టచీకటిగానున్నది. ఎట్టయెదుట నెవ్వరో నిలిచియున్నట్లు మాత్రమే గుర్తింపగలిగినాఁడు.

రఘు :- మీరెవ్వరో తెలిసికొను ప్రయత్నము నాకిప్పుడు లేదు. తన నిరతిశయ కృపాతిశయమున నా ప్రభువు సాక్షాత్కరించిన పుణ్యసమయముననే తమ దర్శనముభాగ్యమును నాకులభించినది. కావున మీరుకూడ పుణ్యదర్శనులే.

వ్యక్తి :- (వినయముగ) దేవా! శత్రుసంహారముకానిదే రఘునాథుఁ డెన్నడైన శస్త్రము నేమరినాడా ?

రఘు :- (విస్మయముతో) మీవాక్యధోరణి కొంచెము వింతగా నున్నది. మీరు నిశ్చయముగా నా ప్రభువుదూతలే. నన్ను ప్రబోధింపనే తెంచిన మహానుభావులు.

వ్యక్తి :- వీరపురుషా! నన్నంతగాఁ బ్రశంసింపనేల ? నా కర్తవ్యమును నేను నిర్వహింప వేతెంచితిని కాని మీ కర్తవ్యమునే మీ రేమరియున్నారు.

రఘు :- (సావధానముగ) నా కర్తవ్యమును నేను మరువలేదు.

వ్యక్తి :- మరువలేదా ?

రఘు :- మరువలేదు.

వ్యక్తి :- మహాశయా! చోళగ సంహారమునకై తా మెట్టి ప్రయత్నములు గావించితిరి. కేవలము ప్రతిన వట్టుట యేనా ?

రఘు :-(సావధానముగ) ప్రతినవట్టి యూరక నిద్రించుట రఘునాథుని మతముకాదు. రఘునాథుఁడు వ్యర్థప్రతిజ్ఞలు సేయువాఁడు కాఁడు. వట్టి ప్రగల్భములు సెప్పుటయు నెఱుంగడు. అన్నియు రేపాహవరంగమున మీరే చూచెదరు.

వ్యక్తి :- మీరు వ్యర్థప్రతిజ్ఞలు సేయువారని నేననలేదు. కాని తన్నిర్వహణమున కొక వెరవు కనుఁగొనవలదా ?

రఘు :- వెరవు ? వెరవేమున్నది! వీర పురుషోచిత మగు వెరవుయుద్ధ మొనర్చుటయే కదా.

వ్యక్తి :- యుద్ధమొనర్చి మీరు చోళగుని సంహరింప మీరెన్ని ఫిరంగులు కాల్చినను ఆతనికోట మీకు స్వాధీనము కాదు.

రఘు :- ఔను. మాకాసంగతి తెలియనిదికాదు. కాని మాకింతకంటె గత్యంతరములేదు. ఉపాయాంతరమును లేదు.

వ్యక్తి :- ఉన్నది. ఉన్నయెడల దానిని మీరనుసరింతురా?

రఘు :- ధర్మదూరముకానిచో తప్పక యనుసరింతును.

వ్యక్తి :- అయిన నావెంట రండు.

ఇరువురును కదలినారు. రఘునాథరాయలు నలువంకలఁ గలయఁజూచినాఁడు. తాను పరధ్యానముగాఁ జాలదూర మరుదెంచినట్లు గుర్తించినాఁడు. తనసేనలు విడిసియున్న చోటచటికి రమైలు దూరమున నున్నది. తనముందు నడచుచున్న వ్యక్తి నాతఁడు చూచినాఁడు. ఆ చీకటిలో రూపురేఖలంత విస్పష్టముగా లేవు. ఆతఁడు వీరపురుషోచితమగు ఖడ్గమును ధరించినాఁడు. కాని యాతని నడకతీరు మాత్రము రఘునాథునకు వింతగాఁ దోచినది. వారట్లు నడచి నడచి యొక తటాకమును సమీపించిరి. రఘునాథుఁడు నలువంకలఁ గలయఁజూచినాఁడు. అదియొక చిట్టడవి. దూరముగా దేవికోట యొక గుమ్మటము వలెఁ గన్పట్టుచున్నది. అందు మనుష్య సంచారమేయున్నట్లు కానరాదు. ఆ తటాకము జలపూర్ణమై యున్నది. పురుషుఁడచ్చట నాగినాఁడు. తటాకమునకు పెద్దమెట్లు గలవు. ఇరువురు నా మెట్లవెంబడి దిగినారు. నూత్నపురుషుడా మెట్లు లెక్కించుకొనుచుఁ బోయి పదియవ మెట్టుదగ్గర నిలిచినాఁడు.

రఘు :- ఇదియేనా మన గంతవ్యము?

వ్యక్తి :- అగునిదియే.

రఘు :- ఇచ్చట మనమేమి చేయవలయును ?

వ్యక్తి :- చూడుఁడు.

ఆ పురుషుఁడు తనకు వలపలివ్రక్క పద్మాకృతిగానున్న నొక శిల్పమునుబట్టి గట్టిగా యీడ్చినాఁడు. చిత్రము ఆ సోపానము రెండుభాగములుగ విడిపోయినది. అందుండి యధో ముఖముగ సోపానపంక్తి దృగ్గోచరమైనది. రఘునాథుఁడు మోమువంచి చూచినాఁడు. ఆ సోపానములన్నియు పాల రాతితోఁ జేయఁబడియున్నవి.

పురు :- రండు.

రఘు :- రహస్య ద్వారమా ?

పురు :- అగును.

ఇరువురును లోనికిఁబోయిరి. కొలది దూరమేగుసరికే సోపానము లంతరించినవి. ఇరువురు నొక సురంగమార్గమునఁ బడి పోవుచుండిరి. కొంతదూరమేగుసరికి వారి యెట్టయెదుట మరల సోపానపంక్తి గోచరించినది. వారా సోపానముల నధి రోహించి పోయి యొక యుత్తమమందిరమును జేరిరి. ఆ మందిరము చంద్రకాంతశిలా వినిర్మితమై స్వచ్ఛమైయుండెను. అందొక వంక భైరవదేవుని మహావిగ్రహము కలదు. ఆ విగ్రహము చెంత నఖండ దీపముగలదు. దాని కనతిదూరముననే యొక హోమగుండము గలదు. ఆ దీపకాంతులలో నా భైరవమూర్తి మిలమిల మెరసిపోవుచుండెను. చతుర్భుజుండును, విస్ఫురద్దంష్ట్రికరాళ వదనుండును, వివిధాయుధ భయంకరపాణియునగు

నా భైరవుని గాంచినంతనే భయచకితులు గానివారరుదు. కాని రఘునాధునకు మాత్రము భైరవుఁడు ప్రసన్న వదనముతోడనే సాక్షాత్కరించినాఁడు. భక్తిపులకితగాత్రుఁడై రాయలమ్మహాదేవునకు సాష్టాంగముగఁ బ్రణమిల్లినాఁడు. ప్రసన్న మందస్మిత వదనముతో నద్దేవదేవుఁడు తన్ను బలకరించుచున్నట్లాతనికి దోచినది. రఘునాధుఁడు లేచి నిలిచినాఁడు.

రఘు :- (పురుషునితో) మహాత్మా! నేనిప్పుడేమి చేయవలెనో సెలవిచ్చెదరా?

వ్యక్తి :- (మందహాసముతో) మీరుధిరముతో భైరవుని దృప్తిఁబొందింప వలయును.

రఘు :- (ప్రసన్నముగ) ధన్యుఁడను. మహాశయా! భౌతికమగు నీ పిండదేహమేనాటికైన నశించునదేకదా! దీని కింతకంటె సద్వినియోగమేమి కలదు. (ఖడ్గము నూడఁబెరికి) ఇదిగో నాశిరమిప్పుడే భైరవుని పాదపద్మములపైఁ దాండవమాడ గలదు.

వ్యక్తి :- (ఆతురతతో) ఆగుడాగుఁడు. మీ సాహసము విక్రమాదిత్యుని దలంపునకు దెచ్చుచున్నది. కాని నా యభిప్రాయమది కాదు.

రఘు :- మరేమి?

వ్యక్తి :- భైరవదేవుని హృదయభాగమున మీ కేదైన గోచరించుచున్న దా?

రఘు :- ఆఁ! ఒక యక్షరమువలె నున్నది.

వ్యక్తి:— ఆయక్షరమే శ్రీదేవుని కీలకమంత్రము. బీజాక్షరము. దానినుచ్చరించుచు, మీ నుదిటి రక్తము నైదుమారులీ హోమగుండమున నాహుతి వేయవలయును. ఆయాహుతులను గ్రహించి, యాదేవుఁడు మీయెడఁ బ్రసన్నుఁడగును.

రఘునాథుఁడట్లే తన రుధిరము నాయగ్నిగుండమున వేల్చినాఁడు. చిత్రము. ఆయగ్నిగుండమునుండి యొక మహా ఖడ్గమీవలకు వచ్చిపడినది.

వ్యక్తి:— ఆఖడ్గమును గ్రహించి భైరవునకు నమస్కరింపుఁడు.

రఘునాథుఁడట్లే చేసినాఁడు. మరలనాతనికి భైరవుని మందస్మిత ప్రసన్నవదనమే మానసగోచరమైనది.

వ్యక్తి:— రాజేంద్రా! కాల మతిక్రమించుచున్నది. త్వరపడుఁడు. ఆఖడ్గము మీచేతనున్నంత కాలము మీరు సురాసురులకు గూడ నజయ్యులై యుందురు. కాని యొక్క రహస్యము. ఈఖడ్గమును మీరు చోళగుని పైఁదక్కనన్యులపైఁ బ్రయోగింపరాదు. అట్లు ప్రయోగింపబడిన యీ శస్త్రము ప్రయోగించిన వారిని సంహరించును. మరియొక విషయము. ఇది చోళగ సంహారమైనంతనే భైరవునిలో లీనమగును.

రఘు:— మహాశయా! నేనీ మహాఖడ్గము నమార్గమున నుపయోగింతునని మీయభిప్రాయమా? మీకింతసందేహమేల! నాకీఖడ్గమే వలదు. నేనిమ్మార్గము నవలంబించినందులకు నాలో నేనే సిగ్గిలుచున్నాను.

వ్యక్తి:-మహాపురుషా! కేవల సత్యస్వరూపులగు మిమ్మెవ్వాను శంకింతును. ఈమాంత్రిక మార్గము నవలంబించినందులకు చింతిలుచున్నారా? ఈమార్గము వీరపురుషోచితము గాదనికదా మీయభిప్రాయము. కాని మీరొక్క విషయమును మరచుచున్నారు. చోళగుహుం మంత్రశక్తిగలవాఁడు. భైరవోపాసనము గావించి దురాపములగు వరములఁబడసినాఁడు. ఆతనికి కామరూప కామగమనములు గలవు. భైరవనిర్మితమగు త్రిశూలమును గేలగీలించి యాతఁడాహవ రంగమున నిల్చెనవో నాతని నెదుర్కొని పోర సురాసురులకును శక్యముగాదు. ఇంక క్షుద్రమానవులాతని కొక లెక్కయా? మహావీరులెందరో యాతని త్రిశూలమున కెరయైరి. వానిని సంహరింపవలెనన్న చో నిదియొక్కటే యేకైకమార్గము. మంత్రపూతమగునీ ఖడ్గమే వాని త్రిశూలమును రూపుమాపగల మహాయుధము. సమర రంగమున నాత్రిశూలమగ్నిజ్వాలల గ్రక్కుచు శత్రుసైన్యాటవిని దవదహనమువోలె దహించును. ఆయగ్నిజ్వాలలు మంత్రబలోత్థితములగుటచే భౌతికములగు సాధనములచే నార్పనలవి కానివి. ఇంకనాతని సంహరించు నుపాయమేమి కలదు? అతనిని సంహరింపకున్నచో జగత్కల్యాణమెట్లు చేకూరును. ఈరాష్ట్రమున నాతఁడు గావించిన హత్యలకు మితియున్నదా? ఆతని యత్యాచారములచేఁగారింపఁబడని పతివ్రతామ తల్లులుకలరా? తమకన్నులయెదుటనే యాత్రిశూలమున కెరయైన తమ శిశువులను దలంచుకొని, యేడ్చుచిల్లాండ్రయాక్రందనధ్వను లిప్పటికిని మనకర్ణకుహరములఁ బ్రతిధ్వనించుటలేదా? రాజేంద్రా! చోళగ

సంహార మవశ్య కర్తవ్యము. దానికీమార్గ మొక్కటియే శరణ్యము. జగమంతయు దారుణాగ్ని జ్వాలలోఁబడి, మగ్గిపోవుచుండగాఁ దన్నివారణోపాయము నాలోచించుట యుక్తమో లేక, పౌరుషము పౌరుషమని యూరకప్రగల్భములు పల్కుట యుక్తమో, మీరే నిర్ణయించుకొనుఁడు.

రఘు:- మీమనసునకు చాలనొప్పి కల్గించినట్లున్నాను. క్షమింపుఁడు.

వృసు:- ఇందుక్షమించుటకేమియును లేదు. వేళ యతిక్రమించుచున్నది. చోళగుడింక నీస్థానమునకే వచ్చును మరలి పోదము రండు.

తొమ్మిదవ ప్రకరణము.

మరునాడు పోరు ఘోరముగ సాగుచున్నది, రఘునాథరాయల సైన్యమప్రతిహతపరాక్రమమును ప్రకటించుచున్నది. నడగొండలవంటి యేనుఁగులు సింహద్వారమును ఢీకొనుచున్నవి. గుభిల్లు గుభిల్లుమను శబ్దముతో సింహద్వారము కంపించుచున్నదేకాని, తెరుపియ లేదు. కొందరు సైనికులు నిచ్చెనలు వైచుకొని కోటగోడలపై కెగఁబ్రాక యత్నించుచున్నారు. పైనున్నవారి కొలతోఁ బొడుచు చున్నారు. కాని రాయల సైనికులు వెనుదీయలేదు. అగ్ని వర్షమున కాహుతి యగుచున్నారు. హాహాకారములొనర్చుచుఁ గొందరు కూలి పోవుచున్నారు. కాని సైన్యము, గుంపులు గుంపులుగా, తండో

పతండములుగా వచ్చిపడుచున్న. అట్టిసమయమున రఘునాథుఁడొకసాహస కార్యమునాచరించినాఁడు. తనవిజయగరుడాద్రి నెక్కి చేత మహాఖడ్గమును ధరించి, కోటగోడను సమీపించినాఁడు. ఒక్కయురుకునఁగోటగోడపైకి లంఘించినాఁడు. లంఘించుటయే తడవుగా నచ్చట నున్న యిద్దరు సైనికుల నొక్కమారే తనకత్తి కెరచేసినాఁడు. ఇంకేమున్నది. రఘునాథుని వెంటనే హస్తిప్పయశెట్టిగప్పలుగూడ బ్రాకారము పైకిలంఘించిరి. ముగ్గురు నచ్చటనున్న సైన్యమును నురుమాడదొడఁగిరి. చోళగుని సైన్యమాప్రదేశమునకు వచ్చులోఁగా, రాయల సైన్యమాప్రదేశము నాక్రమించినది. వెంటనే కొందరు కోట దేవిడీ తెరచివైచిరి. ఇంకేమున్నది! ఒక్క పరువున రాయల యశ్వదళమంతయు లోనఁబ్రవేశించినది. వెన్వెంటనే సైన్యమంతయుఁగోటలోఁ బ్రవేశించినది. చోళగుని సైన్యముకూడ ప్రత్యంగుళమునకును రాయల సైన్యము నెదుర్కొనుచునే యున్నది. కాని చావునకు తెగించి యుద్ధమొనరించుచున్న రాయల సైన్యమును నివారించుట వారికి సాధ్యమైనదికాదు. రణరంగమున కొందరు బలియైననునరే; రాయల ప్రాణములు మాత్రము రక్షింపఁబడవలెనను స్థిరనిశ్చయముతో రఘునాథుని సైనికులు పోరుసల్పుచుండిరి.

రాయల సైన్యము దేవికోటఁ బ్రవేశించినదను వార్త వినినంతనే చోళగున కరికాలుమంట నెత్తికెక్కినది. ఆతఁడు ప్రళయకాలరుద్రునిభంగి భయంకరమగు నొక యట్టహాసమును గావించి, కేలఁద్రిశూలమును గీలించి యొక మత్తకరీంద్రము నధి

రోహించి, యాహవరంగమున కేతెంచినాఁడు. చోళగుని త్రి శూలము ప్రళయతాండవము గావించుచున్నది. రాయల సైన్య ముల నురుమాడుచున్నది. అగ్నిగోళముల వర్షించుచున్నది. మృత్యుదంష్ట్రాకరాళమై యసువుల గ్రసియించుచున్నది.

రాయల సైన్యమంతయుఁ జెల్లాచెదరైపోయినది. సైన్యా ధిపతులెంత. ప్రయత్నించినను దాని నొక్కచో నిలుపలేకుండ నున్నారు. కాని యంతలోనే తమ ప్రతిజ్ఞను స్మరించి వెనుకంజ వేయక నిలువసాగిరి. తండోపతండములుగఁ దదగ్నిజ్వాలల కాహుతి యగుచుండిరి. రాయల సైన్యమునందలి హాహాకార ములు మిన్నుముట్టినవి. రఘునాధరాయ లనతిదూరముననే యుద్ధము సేయుచున్నాఁడు. తన సైన్యమునందలి హాహాకార ములను విని, తన మాతంగము నావంకకు ద్రిప్పినాఁడు. కాని చోళగుని సైన్యములాతనిని జుట్టుముట్టి కదలనీయక నిల్పివేయు చున్నవి. రాయలుగ్రమూర్తియైనాఁడు. చోళగుని సైన్యమును జించి చెండాడి యెట్టెటో మార్గము నేర్పరచుకొనుచు చోళ గుని సమీపించినాఁడు. చోళగుఁడొక్క వికటాట్టహాసము గావించినాఁడు. రాయలకేద్దియో స్మృతిపథమునఁ బడినది. ఆతఁ డించుక యన్యమనస్కుఁడైనాఁడు. క్షణకాలములోనేఁ "ప్రభూ! సావధానులుకండు; త్రిశూలము." అను తన సైన్యకోలాహల ముచే మరల యథాస్థితికి వచ్చినాఁడు. అప్పటికే చోళగుఁడు త్రిశూలమును గురిచేసి రాయలపై విసరినాఁడు. శూలము కన దురు విస్ఫులింగముల నెగజిమ్ముచు, దీర్ఘజ్వాలాభీలమై రఘు నాథునివైపు వచ్చుచున్నది. సైన్యమున హాహాకారములు

ఖండించినాఁడు. చోళగుడు నేలకొరగినాఁడు. రఘునాథుఁడొక్క నిట్టూర్పు విడిచినాఁడు.

"మహాత్మా! మమ్మీ విపత్సముద్రమునుండి యుద్ధరించిన మిమ్మేమని నేనభినందింపగలను. నా శ్రీరామచంద్రుఁడే యీ రూపమున సాక్షాత్కరించి, చోళగాగ్నికి మేమందరము నింధనములగాకుండ రక్షించినాఁడని నా విశ్వాసము." అని రాయలు సబహుమానముగా నా బాలయోధుని బ్రశంసించినాఁడు.

యో :- రాజేంద్రా! లోకకంటకుఁడగు చోళగుని సంహారించిన మీరు సర్వజనస్తవనీయులు. మేమందరమును మీ భృత్యులము. మాకర్తవ్యమునుమాత్రమే మేమునిర్వహించితిమి.

రాయ :- మీరు భృత్యమాత్రులా? ఎంతమాట? మీరిప్పటినుండి నాకు పరమాప్తులు. ప్రాణసమానులు. మీరు నన్నువీడి యెందును బోరాదు. నా సర్వస్వమును మీ యధీనము. మీరు నాకు ప్రాణమిత్రులవలె యుండవలయును.

యో :- మహాపురుషా! తృణమును మహామేరువుగాఁ బ్రశంసించుచున్నారు.

రఘు :- అట్లనకుఁడు. ముందు స్నేహమైత్రి నంగీకరించి నన్ను ధన్యునిగావింపుఁడు.

యో :- మిమువంటివారి సాహచర్యము, మము వంటివారికి దుర్లభముకదా! అట్టిదయాచితముగ సంభవించునప్పుడు నిరసించునంతటి వెంగలి యుండునా?

రఘు :- ధన్యుఁడను. రండు. మన పటకుటీరముపకుఁ బోవుదము.

యో :- రాజేంద్రా! మీరు సర్వధా కృతకృత్యులు కాలేదు. మీరు నిర్వర్తింపవలసిన కార్యమొండుమిగిలియున్నది.

రఘు :- ఏమది ?

యో :- మీరెండవ ప్రతిజ్ఞను విస్మరించితిరా ?

రఘు :- లేదు, కాని సింహాళేశ్వరుని జాడ రవంతయును దెలియ లేదు.

యో :- ఆతఁడిందే కారాగారమున బంధింపబడి యున్నాఁడు.

రాయల యాశ్చర్యమునకు మేర లేదు. ఆతని కనుదమ్ము లానందాశ్రుపూర్ణములైనవి. ఆతని హృదయము పొంగినది. ఆతని నెమ్మోము ప్రమోదచంద్రికా వికసితమై, ప్రణయసౌరభముల వెదజల్లినది.

రఘు :- ఎట్లు ? నా ప్రాణసఖుఁడు సింహాళేశ్వరుఁ డిందే కారాగారమున నిడుములు పడుచున్నాఁడా! మిత్రమా! రండు. ఆలసింపక నాకాస్థలమును జూపుడు.

వారిర్వురు కారాగారమువైపు నడువసాగిరి. వారి వెంబడినే సైన్యాధిపతులును నడచిరి. ఇంక పలుమాట లేల ? తన బాల్యసఖుని కారాగారమునుండి విడిపించి రఘునాథుఁడు సర్వధా కృతకృత్యుడైనాఁడు.

ఖండించినాఁడు. చోళగుడు నేలకొరగినాఁడు. రఘునాథుఁడొక్క నిట్టూర్పు విడిచినాఁడు.

"మహాత్మా! మమ్మీ విపత్సముద్రమునుండి యుద్ధరించిన మిమ్మేమని నేనభినందింపగలను. నా శ్రీరామచంద్రుఁడే యీ రూపమున సాక్షాత్కరించి, చోళగాగ్నికి మేమందరము నింధనములగాకుండ రక్షించినాఁడని నా విశ్వాసము." అని రాయలు సబహుమానముగా నా బాలయోధుని బ్రశంసించినాఁడు.

యో :- రాజేంద్రా! లోకకంటకుఁడగు చోళగుని సంహరించిన మీరు సర్వజనస్తవనీయులు. మేమందరమును మీ భృత్యులము. మాకర్తవ్యమునుమాత్రమే మేమునిర్వహించితిమి.

రాయ :- మీరు భృత్యమాత్రులా? ఎంతమాట? మీరిప్పటినుండి నాకు పరమాప్తులు. ప్రాణసమానులు. మీరు నన్నువీడి యెందును బోరాదు. నా సర్వస్వమును మీ యధీనము. మీరు నాకు ప్రాణమిత్రులవలె యుండవలయును.

యో :- మహాపురుషా! తృణమును మహామేరువుగాఁ బ్రశంసించుచున్నారు.

రఘు :- అట్లనకుఁడు. ముందు నామైత్రి నంగీకరించి నన్ను ధన్యునిగావింపుఁడు.

యో :- మిమువంటివారి సాహచర్యము, మమువంటివారికి దుర్లభముకదా! అట్టిదయాచితముగ సంభవించునప్పుడు నిరసించునంతటి వెంగలి యుండునా?

రఘు :- ధన్యుఁడను. రండు. మన పటకుటీరమునకుఁ బోవుదము.

యో :- రాజేంద్రా! మీరు సర్వథా కృతకృత్యులు కాలేదు. మీరు నిర్వర్తింపవలసిన కార్యమొండు మిగిలియున్నది.

రఘు :- ఏమది ?

యో :- మీరెండవ ప్రతిజ్ఞను విస్మరించితిరా ?

రఘు :- లేదు, కాని సింహళేశ్వరుని జాడ రవంతయును దెలియ లేదు.

యో :- ఆతఁడిందే కారాగారమున బంధింపబడి యున్నాఁడు.

రాయల యాశ్చర్యమునకు మేర లేదు. ఆతని కనుదమ్ము లానందాశ్రుపూర్ణములైనవి. ఆతని హృదయము పొంగినది. ఆతని నెమ్మోము ప్రమోదచంద్రికా వికసితమై, ప్రణయసౌరభముల వెదజల్లినది.

రఘు :- ఎట్లు ? నా ప్రాణసఖుఁడు సింహళేశ్వరుఁ డిందే కారాగారమున నిడుములు పడుచున్నాఁడా! మిత్రమా ! రండు. ఆలసింపక నాకాస్థలమును జూపుడు.

వారిద్దరు కారాగారమువైపు నడువసాగిరి. వారివెంబడినే సైన్యాధిపతులును నడచిరి. ఇంక పలుమాటలేల ? తన బాల్యసఖుని కారాగారమునుండి విడిపించి రఘునాథుఁడు సర్వథా కృతకృత్యుడైనాఁడు.

పదవ ప్రకరణము.

మాటిమాటికి యుద్ధములనే వర్ణించుచు మాచదువరులకు విసువు కల్గించుట మామతముకాదు. కావునసంక్షేపముగఁ దరువాతి కథ చెప్పెదము. చోళగసంహారానంతరము రాయలు విశ్రాంతియైనఁ దీసికొనలేదు. మరునాడే, ససైన్యముగ సముద్రతరణము గావించుటకు వలయు సన్నాహములు గావింప నాజ్ఞాపించినాఁడు. ఈమారు కూడ పడవల వంతెనపైనే సైన్యము సముద్రమునుదాటి సింహళతీరమును జేరినది. రాయలు యథాప్రకారముగఁదన విజయగరుడాద్రి నధిరోహించియే పారావారమును దరించినాఁడు. వెంటనే హుటాహుటిఁబయనము సాగించి జాఫ్నాకోటను ముట్టడించినాఁడు. దరికేతెంచిన సైన్యముపై బుడతకీచుల ఫిరంగులు పనిచేసినవికావు. అకోటయు శత్రుదుర్భేధ్యమైనది కాదు. కావున రాయలసైన్యమనాయాసముగ నందుఁ బ్రవేశించినది. చేయునదిలేక పోర్చుగీసువారు పలాయన మంత్రమవలంబించిరి. కన్నబిడ్డలను, గాదిలియిల్లాండ్రను, అష్టకష్టముల కోర్చి యార్జించిన ధనరాసులనుగూడవిడి, పాపము బుడతగీచులోడలపై నెక్కి పారిపోయిరి. రాయలచ్చటనే సింహళేంద్రుని పునః ప్రతిష్ఠితునిగావించి, యందొక దినముమాత్రమే సింహళాధిపతి కోర్కెపై వసియించి, యనంతరము సముద్రమును యథాపూర్వముగనే తరియించి, నిరంతర ప్రయాణములతో పలవానేరి కేతెంచి, యందు విడిసెను. అచ్చటికర్క్రోసు దూరములోనే జగ్గరాజాదులు ససైన్యముగ విడిసియుండిరి.

మఱునాఁడు ప్రొద్దుపొడుచునక పూర్వమే రాయలు మేల్కాంచి, సుస్నాతుఁడై శ్రీరామ పూజాది నిత్యకృత్యములఁగా నిర్వర్తించి, శ్రీమూర్తి దానాద్యశేషదానములు గావించి, శ్రీవైష్ణవులొసంగిన యక్షతలను శిరమునదాల్చి, యాదిత్య హృదయమును నిష్ఠతో జపించి, యైదారు ఘడియల ప్రొద్దెక్క నంతనే యారగించి, రణభేరి మ్రోగింప నాజ్ఞాపించెను. అటు జగ్గరాజాదులుగూడ రణభేరి మ్రోగించి, యుద్ధసన్నద్ధులైరి. ఇరువాగుల సైన్యములును దోపూరుపద్ద నొండొంటి నెదుర్కొనినవి. హయహేషలును, మదగజ ఘీంకృతులును, పోటుబంటుల వీరాలాపములును మిన్నుముట్టుచుండెను. ప్రళయకాలమున నుత్తుంగతరంగ సంఘములతో నాభీలములగు మహాసముద్రము లొండొంటి నెదుర్కొనుచున్నట్లామహా సైన్యములు రెండును నొండొంటి నెదుర్కొనినవి. పోరు ఘోరముగ జరుగుచుండెను. ఒకవంక ఫిరంగులు గుభిల్లుగుభిల్లుమను శబ్దములతో నగ్నిగోళముల వర్షించుచుండెను. ఒక వంక తుపాకులు పఠిల్లు పెఠిల్లుమని పేలుచుండెను. ఒకవంక కరవాలముల ఖణఖణార్భటులు వినవచ్చుచుండెను. ఒక వంక జివ్వుమను శబ్దముతో నీటులెగురుచుండెను. రక్తమేరులై పారుచుండెను.

నాటి యుద్ధమున రఘునాధరాయలు మధ్యందిన మార్తాండుని వోలె దుష్ప్రేక్ష్యుఁడైయుండెను. ధవళంబగు నొక జవనాశ్వమునధిరోహించి, వజ్రసన్నిభమగు కరవాలమును గిరిగిర ద్రిప్పుచు, నాతఁడాదినమున నాహవరంగమున వీరవిహారము గావించుచుండెను. ఆతని నెదుర్కొనినవారెల్ల వీరస్వర్గ

మలంకరించుచుండిరి. ఆతని కరకుకరవాలమునకెరయై, తాటిపుచ్చెలవలె, మస్తిష్కము లెగిరిపడు చుండెను. ఆతఁడాదినమున సందరికన్నిరూపులై, విశ్వసంహారమును గావింప విజృంభించిన విరూపాక్షుని దలంపునకు దెచ్చుచుండెను. రుధిరధారాసిక్తమగు నాతనిశరీరము, జాజ్వల్యమానకీలికీలాకలాపము భంగి భయదమై యుండెను. ఇట్లుసమసమరమునంబ్రళయతాండవము గావించుచున్న రఘునాథునకనతిదూరమున గొబ్బూరి జగ్గరాజు కానుపించెను. ఒక్క యుదుటున నాకొన్న బెబ్బులివోలె రఘునాథుఁడాతనిపైఁబడి యొక్కవ్రేటున నాతని శిరమును నేలడుల్ల నేసెను. జగ్గరాజహతకుఁడు మరణించినంతనే, యాతని సేనలు చెదరి పారజొచ్చెను. చేయునది లేక ముత్తువీరప్ప కదనరంగమునుండి పలాయితుఁడాయెను. పాపము కృష్ణభూపతి యొంటిగా నాయాహవరంగమున నుండెను. ఆతని యేన్గునునడిపించు మావటి యొకవీరుని కరకు భల్లమునకెరయైనాఁడు. శత్రుసేనలు చెల్లాచెదరై పారిపోవుచున్న యీ సమయమున నాతనికి మావటియెక్కడ లభించును ? స్వయముగా నా మదగజమును నడిపించుకొను శక్తి యాతనికి లేదు. క్రిందికురికి పారిపోవుట కాతని కాలుసేయాడుటలేదు. పాపమాతఁడందే, యుండి బెదరి బెదరి యిటు నటు బరికించుచుచుండెను. పారిపోవుచున్న ముత్తువీరప్పను భటులు పట్టితెచ్చి రాయల కప్పగించిరి. వీరపనీడధోముఖుఁడై రాయల మ్రోలనిలిచి యుండెను. రాయలమోము క్రోధఘూర్ణితమై రక్తచందనమలందినట్లు జ్వాలమైగన్పట్టెను. వీరపనీడు భీరువుకాకపోయినను మహావీరుల తెగలో మాత్రముచేరడు.

ఆతనికసువులన్న దీపిమెండు. రాయల పాదములపై శరణు శరణని యాతఁడు వ్రాలవలసినదే కాని యందులకాతని రాచ ఠీక మడ్డు వచ్చినది. ఆతఁడు ప్రాణభయముచే గజ గజ వడకుచుండెను. సిగ్గుచే వెలవెల పోవుచుండెను. తన్ను రక్షింప మనస్సులో వేయిదైవములకు మ్రొక్కుచుండెను. రాయలాతని వైపొకనిశితవీక్షణమునుబరపి, యనంతరము సచివసామంతదండనాథాదులవైపు తన చూడ్కులు మరలించినాఁడు, ఈ ద్రోహికి మీరువిధించు శిక్షయెద్ది? అనియాచూడ్కులభావము. మరియు వీరపనీని దీవ్రదృక్కులనవలోకించుచు దండనాథాదుల నుద్దేశించి రాయలిట్లు పలికినాఁడు.

రాయ:- ఈతఁడు జగత్కంటకుఁడగు చోళగునకుఁ జేదోడు వాదోడుగఁబనిసేసి, జగద్ద్రోహియైనాఁడు. మహాపాపియగు జగ్గరాజున కండయైనిలిచి సామ్రాజ్యమునెడ ద్రోహియై చరించినాఁడు. శ్రీరంగరాజాదులఁ హత్యగావింప బ్రోత్సహించిన మహాపాపి. ఈతనికి మీరెట్టిశిక్ష విధింతురో, చెప్పుడు.

దండ:- ఈజగద్ద్రోహికి కఠినమరణదండనమే విధింపనగును. కుక్కలచేఁగరపించిగాని, నిశితాయుధములచేఁబొడిపించిగాని, యీతని నంత మొందింపనగును.

దండనాథాదుల వాక్యములింకను ముగియలేదు. చుక్క తెగిపడునట్లొక యాశ్వికుఁడా ప్రదేశమునకే హుటాహుటివచ్చి రాయల పాదపద్మములపై వ్రాలినాఁడు. ఆతని గాంచినంతనే రాయల ముఖమండలము ప్రసన్నమైనది. ఎవ్వరాతఁడు ? పాఠ

కమహాశయా! ఆతఁడే చోళగరహస్యమును రాయలకెఱింగించిన బాలయోధుఁడు. కావుననే, అట్టివిషమ సమయమునఁగూడ రాయలమోము ప్రసన్నాకృతి వహించినది రాయలాతని నర్ధాసనాసీనుని గావించి "మిత్రమా? ఏమిది? నీమోము దిమ్మవివర్ణమైయున్న దేల? ఎద్దియైన నాపద సంభవించినదా? మరియు, ప్రాణసముడవగు నీవు నాపాదములపై వ్రాలుట నాకు లజ్జాకారణముకదా! నావలన నీకెద్దియైన సాహాయ్యము కావలయునా? కోరికోనుము. నీకోర్కె యెట్టిదైనను రఘునాథుఁడు దీర్పుటకు సంసిద్ధుఁడై యున్నాఁడు."

బాల. యో:- కృపానిధీ! నాకోర్కె వినినంతనే, నాపై మీకుగల సద్భావమంతరించునని నేనెఱుంగుదును. కాని యింక నాకు మార్గాంతరములేదు. కావున నాప్రార్థనమెట్టిదైనను మీరునన్ను మన్నింపవలయును.

రాయలు:- (చిఱునవ్వుతో) మిత్రమా! ఇంతసందియ మేల? ఒకనాఁడు నీవు మమ్ము మృత్యుముఖమునుండి కాపాడితివి. ఆయుపకృతి సామాన్యమైనదా? దానిని నేముమరచితిమను కొంటివా? తప్పక కోరికోనుము. రఘునాథుఁడు తనప్రాణముల నైన నర్పింప సంసిద్ధుఁడై యున్నాఁడు.

సచివసామంత దండనాథాదులు సంభ్రమాకులితమన స్కులై యీప్రసంగము నాలించుచుండిరి. ఆబాలయోధుని కోర్కెయేమైయుండును? కొంపదీసి, రాయలప్రాణములనే కోరడుకదా! అని వారిలోవారే గుసగుసలాడుచుండిరి. బాల

యోఘుని గాంచినంతనే వీరపనీడును విస్మయపరీతచేతస్కుఁడై నాఁడు. మఱియు దైన్యము దోపనాతని వంకకే చూచుచున్నాఁడు.

బాలయోఘు :- మహావీరా! నాపై మీదయగలదేని, మీ యెదుట నిలిచియున్న జగద్ద్రోహియగు నీ వీరపనాయని విడిచిపుచ్చుఁడు.

రాయలు తుల్లిపడినాఁడు. సచివసామంతాదు లదరిపడిరి. సైనికులలోఁ గోలాహల ముదయించినది. వీరపనీడు మాత్రము నిశ్చలుఁడై యట్లే నిలిచియున్నాఁడు.

రాయలు :- ఇదియేమి కోర్కె. వీఁడు మహాపాపి; సమ్రాట్టును హత్యగావించిన కిరాతకుఁడు. లోక కంటకుఁడగు చోళగుని కుడిభుజము. వీనివిడుచుట రాచపాడియా? జగత్కల్యాణము నాశించి చెప్పుచున్నాను. ఈ విపరీతపుఁ గోర్కె మానుము. ఇంకేదియైనఁ గోరుకొనుము.

బాల యో :- మహాశయా! ఈతనిగూర్చి మీరు పల్కిన దంతయు సత్యమే. నేను నీతియెఱుంగక మిమ్మర్థించితి ననుకొను చున్నారా? వీని దౌర్జన్యమునకు మరణదండనమే యుచితదండన మనియు నేనెఱుంగుదును.

రాయలు :- అన్నియుఁ దెలిసియుండియు, నీ జగత్కంటకుని రక్షింప యత్నించుటకుఁగల కారణమేమో మేము విన వచ్చునా?

బాలయో :- రాజా! కారణములేకుండ మందుడైనను గూడ నేకార్యమునాచరింప యత్నింపఁడను నార్యోక్తిని మీరు వినలేదా? తగినంత కారణము కలదు కావుననే, ఈతనికి ప్రాణభిక్ష నిడుడని నే నర్థించుచున్నాను. కాని యకార్యకారణ మెద్దియో చెప్పుటకిప్పుడు వలనుపడదు. సకాలమునందే మీకది తెలియఁగలదు. అది సిగ్గుపడవలసిన విషయము మాత్రము కాదని నేను మనవి చేసికొనుచున్నాను. ఇంక నే చెప్పవలసిన దేమియును లేదు. మీ యిచ్చవచ్చినట్లు కావింపఁగును.

రాయలు :- మిత్రమా! కోపమువలదు. వీఁడు లోకకంటకుఁడగుటచే నింతదనుక వచించితిని. కాని యీమాట తప్పనుద్దేశముతో గాదు. ఇదిగో నీకోర్కి ననుసరించి, వీరపనాయని విడిచిపెట్టుచున్నాము.

ఇట్లు వీరు మాటలాడుకొనుచుండఁగాఁ గొందఱుభటులు కృష్ణభూపతిని బట్టి తెచ్చుచుండిరి. ఆతఁడేడ్చుచున్నాఁడు. మొత్తుకొనుచున్నాఁడు భటుల పాదములపైఁ (వాలి) బతిమాలుకొనుచున్నాఁడు. "నేను నాజన్మలోఁ గత్తిపట్టి యెఱుఁగను. ఇట్టి నేనెవ్వరిని జంపగలను? నన్ను నిష్కారణముగా బంధించినారు." అని మొరపెట్టుచున్నాఁడు. కాని యప్పుడాతని మొర నెవ్వరాలకింతురు. భటులాతనిని రాయలకడ కీడ్చి తెచ్చిరి. రాయలను జూచినంతనే యాతఁడు బాలునివలె రోదించుచు నాతని పాదములపై వ్రాలి "శరణు శరణు మహారాజా! రక్షింపుము. ఇఁక నెన్నఁడు నిట్టి యకృత్యము లాచరింపనని యిదుగో

లెంపలు వాయించుకొను చున్నాను.” అని యెలుగెత్తి యఱచుచు రెండుచేతులతో లెంపలు వాయించుకొన సాగినాడు. రాయల కాతనియెడ నెక్కడలేని స్నేహభావమును గల్గినది. కరుణయుఁ గల్గినది. కొందరాతనినిజూచి లోలోన నవ్వుకొనిరి. రాయలందరి దిక్కుమొగంబై, “నా కులదైవతము, నా ప్రాణమునకుఁ బ్రాణము, నన్ను సదా మనుచునేత, నా శ్రీరామచంద్రుఁడు శరణాగత త్రాణపరాయణుఁడు” అని పల్కినాఁడు. “ఈతని విడిచిపెట్టుట యే భావ్యము. పశ్చాత్తప్తుఁడు” అని దండనాథాదు లేకగ్రీవముగ పల్కిరి. “తంజాపురీ ప్రభువులు ధర్మరహస్యము నెఱింగిన మేటివీరులు” అని బాలయోధుఁ డుచ్చైస్స్వరమునఁ బల్కినాఁడు. కృష్ణభూపతి యంతవఱకుఁ దన గోలలోనే యున్నాఁడు. బాలయోధుని కంఠస్వరమును వినినంతనే తుళ్లిపడి, యాతని దిక్కుమొగంబై తేఱి పాఱజూచినాఁడు. అంతట రాయలాతనితో “అట్లు చూచెద రేమి? ఆతఁడు నా ప్రాణసఖుఁడు. చోళగ సంహారమప్పుడు మా ప్రాణమును గాపాడిన దయాశాలి. ఈతని మీ రెక్కడనో చూచినట్లున్న దే మీముఖ విలాసము ?” అని పల్కినాఁడు. బాలవీరుడు మోము దించుకొని యున్నాఁడు.

కృష్ణ :– అయ్యో! ఎఱుఁగ కేమి ? ఈతనిని మీకంటె బాగుగా నెఱుఁగుదును.

రాయల యాశ్చర్యము మిన్నుముట్టెను. ఆ బాలయోధుఁడెవ్వరో తెలిసికొనవలెనను కుతూహలము, ఆతని నుచితరీతి సంభావింపవలెనను తీవ్రవాంఛ, కృష్ణభూపత్యాదు

లకు నాతనికిగల సంబంధమెట్టిది యను ప్రబలసందేహము రాయల హృదయము నొక్కమారే ముప్పిరిగొని యాక్రమించెను.

రాయలు :- (ఆతురతతో) మీకు తెలియునా? అయిన నీతఁడెవ్వరో, త్వరగాఁ జెప్పుదరా సామీ!

కృష్ణ :- ఈతఁడెవ్వరు? ఈమె.

రాయ లొక్కమా రాశ్చర్య చకితుఁడై యదరిపడినాఁడు. అచ్చటనున్న వారందరు 'ఆఁ ఏమి? స్త్రీయా?, అని యుచ్చైస్స్వనమున నరచిరి. కొందరు కృష్ణభూపతికి మతి చలించినదను కొనిరి. కొందరందేమి రహస్యమున్నదో తుదవరకు విని మరియు నిశ్చయింపవలెనను చుండిరి. కొందరా ప్రసంగమంతయు వట్టి భ్రాంతియేమో అను భావనను లోనగుచుండిరి. కృష్ణభూపతి మరల నందుకొనినాఁడు.

కృష్ణ:-రఘునాథా! యోధవేషముననున్న వ్యక్తి ఈమెయేకాని యీతఁడుకాడు. మీరీమె కనేవిధముల ఋణపడి యున్నారు. అందు ముఖ్యముగ నీవు మొట్టమొదట చిద్ఘనానందుల యాశ్రమమున నీమెను జూచితివి. చిద్ఘనానందులనగా నెవ్వరో మహాయోగి యనుకొనవలదు. ఆతఁడే మాయావియగు చోళగుఁడు. ఆతఁడు విషమొసంగి నిన్ను జంప యత్నించినాఁడు. నీకు దైవబలము కలదు. కావుననే యా సమయమున కీమెయు నందేయుండుట తటస్థించినది. వానిదురూహ లీమెకు బాగుగాఁ దెలియును. వేయేల వాని సర్వరహస్యములు

నీమెను దెలియును. కావుననే యాతని యాతిథ్యము నెంత మాత్రమును స్వీకరింపవలదని నన్నీమె నివారించినది.

రాయలు :- ఏమి? చిద్ఘనానందుడే చోళగుడా. ఆతనిని నేనును సందేహించితిని. కాని యాతడే చోళగుడను నూహా నాకు గలుగలేదు. చోళగునకు నాతని కిద్దియేని సంబంధముండునను కొంటిని. అప్పుడు నా ప్రాణముల గాపాడిన దీనెరియా ?

కృష్ణ :- అంతమాత్రమేనా ? ఈమెయే మీకండగా నిలిచియుండనిచో మీరు మమ్ము సాధించియుందురా ? మా సర్వప్రయత్నములు నీమె మూలముననే విధ్వంసములైనవి. యాచమనాయనింగారిని, రామరాయలను, అటవీ మార్గమున రక్షించిన దెవ్వరు? ఈమెయే. యాచమనాయని నడ్డగించిన వారు దొంగలు కానేకారు. వారు మేమంపిన సైనికులు. ఈమెయే లేకున్నచో నా రహస్యము బ్రహ్మకు దెలిసియుండెడిది కాదు. మరియు చోళగుని సర్వరహస్యములును నీ కెఱింగించిన దీమెయేకదా ! కాకున్న నాతని త్రిశూలము నెదుర్కొన మానవ మాత్రులకు సాధ్యమగు విషయమా?

రాయ:- (అచ్చెరువుతో) ఎంతయచ్చెరము. యాచమనాయనింగారి నీమెయేనా మధ్యమార్గమున రక్షించినది? చోళగ త్రిశూల రహస్యము నీమెయే నాకెఱింగించినది? చోద్యముగనున్న దే. మహాశయా! దైవమునలె మమ్మిన్ని యాపదలనుండి యుద్ధరించిన యీయాప్తురాలెవ్వరో తెల్పెదరా ?

కృష్ణ:- ఇంక దాపరిక మేల? ఈమె వీరపనాయని యనుంగు సోదరి, మధురాంబిక.

బాలవీరుని మోము సిగ్గుచే నెఱ్ఱనడి లేగులాబుల పూచినది. మోముదమ్మిపై చిఱుచెమ్మటలు పోసి ముత్యాల కాంతుల నీనుచున్నవి. లజ్జాభరముచే సించుక వ్రాలియున్న యామె కనుదోయి, దరవికస్వరపద్మశ్రీని వహించినది. అప్పుడామె యనుపమ మోహనమూర్తి, యమలమై యతిలోకసుందరమై, చూపట్టినది. ఉచ్ఛ్వాసనిశ్వాసములనుగూడ బిగబట్టి, యందరు నాతరత తోనేమి జరుగు నాయని చూచుచుండిరి. అంతనంకు మూగవలె నిలిచియున్న వీరపనీడు ముందు కేతెంచినాఁడు.

వీరపనీడు:- రఘునాథా! నీవు మాయందరికంటె వయస్సున జిన్నవాడవయ్యు, బుద్ధిచే, ధర్మతత్పరత్వముచే నధికుఁడవు. మరియు నిప్పుడే మాకు ప్రాణదానము గావించితివి. నీకు మేమనేకవిధములబుణపడి యున్నాము. ప్రస్తాముఁడవగు నీకు మేమేమి యుపాయన మీయగలము? ఇదిగో యీయమూల్య రత్నమును నీకొసంగుచున్నాను, పరిగ్రహింపుము. (మధురాంబికను జూపుచు) ఈమెనీకు సర్వథా తగియున్నది వయోరూపములందును, ధర్మతత్పరత్వమునందును, వీరవ్రతము నందును, ఈమె నీకెందునుదీసిపోదు. మరియుఁజిన్ననాటనుండియు నిన్నుప్రేమించినది. ఈనాటి కనురూపవయోగుణ సమన్వితులగు దంపతులనుగూర్చి, విధాతచరితార్థుఁడైనాఁడు. (అని యామెపాణిని గ్రహించి రఘునాథుని చేతిలో నుంచినాఁడు.)

అచ్చటనున్న వారందఱు హర్షధ్వానముల గావించి, సమయోచితముగఁ బ్రవర్తించిన వీరపాండ్యుని బ్రశంసించిరి.

రఘునాథుఁడా యుద్ధరంగమునందే రామరాయలను సామ్రాజ్యాభిషిక్తుని గావించినాఁడు, పాండ్యతుండీర విభులు నాయుత్సవమునఁ బాల్గొనిరి. అనంతరము విజయ దుందుభులు మ్రోగుచుండఁగా, రాయలు పురాభిముఖుఁడైనాఁడు.

పదునొకండవ ప్రకరణము.

నాఁడు తంజాపురము కన్నులపండువుగా నలంకరింపఁబడి యుండెను. పురవీథుల మృగనాభిపంకముతోఁ గలయంపి జల్లినారు. కలువడంబులు గట్టినారు. కప్పురంపు టనఁటికంబములు నాటినారు. ముత్యాలరంగ వల్లులు దిద్దినారు. సుధాధవళితంబులగు కుడ్యభాగంబులపైఁ జిత్రవిచిత్రములగు చిత్తరువులు చిత్రించినారు. ఆకసమ్మునంటు కోటబురుజులపై నవమణిమయములగు కాంతులఁ జిమ్ముచు, మందపవమాన సంచలితమ్ములగు కేతనముల నేకము లెగురుచున్నవి. గుడిగోపురములపైఁ జెక్కంబడిన శిలావిగ్రహములు వివిధవర్ణోపేతములై బాలభానుని కిరణ జాలములో మిలమిల మెరసిపోవుచున్నవి. దేవతాయతనములలో నిరంతరముగ ఘంటా నినాదములు వినవచ్చుచున్నవి. సిగలలో సంపెగ పూవులు తురిమి, మోమునఁ గస్తూరి నామములను దిద్ది, గలగలలాడు క్రొంబట్టు పుట్టములతో, మిల

మిలమిలలాడు జలతారు వలెవాటులతో, తళతళలాడు తారహార ములతో, సంపన్నులగు యువజనులు రాజవీథుల రామస మెుట్టిపడగా నడచుచుండిరి. మేడలపై మిద్దెలపై శృంగార వతులు, బంగారు తీగెలవలె నిలిచి, పట్టనసౌభాగ్యమునవలో కించుచుండిరి. గమగమ వాసనలు వెదజల్లు మల్లెలు, మొల్లలు, విరజాజులు, సంపెగలు, లేగులాబులు, రాసులుగ బోసికొని కలు వరాచప్పరములపై నాసీనలై పుష్పలావికలు పురవీథులఁబచా రులుసేయు విటజనముతో నర్మగర్భసల్లాపము సేయుచుండిరి. బాలురు కేకలిడుచు నటునిటుఁబర్వులు వెట్టుచుండిరి. బజారు లలో నర్తకుల నెత్తావులుగుబాళించుచున్నవి. హాసధ్వనులతో నట్టహాసములతోఁ జతురవచోరచనలతో సరససంగీతకలస్వనము లతో, నగరమింతయు మార్మోగుచుండెను. ఏమిటులకీ యానం దము ? ఎందులకీ యాడంబరము ? ఓహో! తెలిసినది. రఘు నాథరాయలవారానాడు విజయలక్ష్మీ సమేతులై పురప్రవే శమును గావింతురు. అందులకే యీ యానందము. అందులకే యీ యాడంబరము.

రాయలవారి యాగమనమును సూచించుచు నగరబహిః ప్రాకారముపై రెండు ఫిరంగులు ప్రేలినవి. పట్టనమున జన కోలాహల మతిశయించినది. పురవీథులన్నియుఁ గిటకిట లాడు చున్నవి. తండోపతండములుగ జనులందరు సప్తమప్రాకారము వంకకే చనుచుండిరి. కోటలోనుండియు నెదుర్కోలు సన్నాహ ముతోఁ గొందరు మహాజనులు బయలుదేరిరి. మహామంత్రులు గోవింద దీక్షితులవారు, యాచమనాయనింగారు, యజ్ఞనారా

యణదీక్షితులు, వేంకటమఖి మున్నగువారందు ముఖ్యులు. రామభద్రాంబ, మధురవాణి, మున్నగువిదుషీమణులును నా యెదురుకోలు సన్నాహములోఁ బాల్గొనిరి. పూర్ణకుంభములతోఁ బుణ్యపురంధ్రులు ముందు నడచుచుండిరి. వారికిరువంకలఁ జలనూపురఝుళంఝుళారవములతో వారాంగనలు మందమంద గతులఁబోవుచుండిరి. ఒకవంకను ద్విస్వరమున వేదాశీర్ఘోషములు వినవచ్చుచుండెను. ఒకవంక భేరీపటహాది నానావిధ వాద్యధ్వనులు మిన్ను ముట్టుచుండెను. ఒకవంక వేణువీణాదికలక్వాణములు, కర్ణపుటములకమృతమునుజిలుకరించుచుండెను. ఒకవంక గాణిక్య మనోజ్ఞ నృత్తగానంబులు మురిపెములు గులుకుచుండెను. కొందఱు ముత్యాల సేసగుల పళ్లె ముందు నడచుచుండిరి. కొందఱు పన్నీటి కుప్పెలు పట్టుకొనియుండిరి. కొందఱు చాదుదవిటీలు కేల నిలిపిరి, కొందఱు మణిమయంబులగు మకరతోరణములు మోయుచుండిరి. ఒకయెడ మేరువుదివిటీలు మిలమిలమెఱయుచుండెను. ఒకచోట కంచు వెండి బంగారు కైదివిటీలు వెలుగుచుండెను. ఒకవంక 'రాణగల బాణవిద్యలు దండుగా నిండియుండెను.' ఒకచాయఁ బెనుగల దీపముల తేరులు నయనపర్వముగ నుండెను. ఒక క్రేవ 'భూచక్ర గొడుగులు నొక చెంత సౌవర్ణ రాజతచ్ఛత్రచామర ధ్వజవ్యజనాదులును'ఁ బ్రకాశించుచుండెను. ఒకదారి 'ప్రాగలేసి పగలు వత్తులు మిన్నగా వెన్నెలలు గాయుచుండెను. ఒకప్రక్క 'రావణకుంభకర్ణ వాలి సుగ్రీవ హనుమదాది భావములమించు దీపప్రతి

మలును, గోవర్ధనోద్ధరణ గోపికా వస్త్రాపహరణ భావచిత్రము లును, విరాజిల్లుచుండెను.

ఇట్లు సకలానంద దాయకంబైన యుత్సవమునందు, గోవిందయజ్వాదులు విజయలక్ష్మీ సమపేతుండగు రఘునాథు నెదుర్కొనిరి. ఓహో! ఏమి యా సింగారపు సొగసులు? చూచుటకు రెండు కన్నులు చాలవు. వర్ణించుటకొక్క నాలుక చాలదు. ఆతఁడానాఁడు రంగారు బంగారు చుంగులచే మిటా రించు, మేల్మి పసిండి పట్టుపుట్టమును గట్టిగట్టినాఁడు. సరిగె ముత్యాల చకచకద్యుతులచే నింపులు గులుకు పయిఁడిశేసఁర చట్టిదొడిగినాఁడు. కలికి పచ్చల తురాయితో గలకలలాడు ముత్యాల కుళ్ళాయిని శిరమునఁబూని మోరగా ముడిచిన సిగపై సంపెంగపూవుల సరములుదాల్చి, సిద్ధంపు జెక్కుటద్దంబుల నీడలు దేరఁ బెద్దచౌకట్లు పిరియమారఁబూని, మేనఁ గుంకుమ్మాంగ రాగంబు గుబాళింప, వీనుల మవ్వంపు జవ్వాదిని నించి నాఁడు. కంటసరంబును గంఠమాలికలను, బచ్చలపదకంబును, బవిరిచెక్కడంపు బనివాడితనముగల ముత్యాలతాళియు నెదపై నమర్చి శాత్రవకంఠలుంఠన పరిశస్తములగు హస్తముల వజ్రాల చేసరులు, కెంపుల కడియాలు, నవరత్నఖచితములగు నాగా వుములను ధరియించి, యకలంక నూత్న రత్నాంగుళీయకముల నంగుళులపై హాయిన్న మెఱయ నమర్చినాఁడు. సైనుంతల మెట్టు వామపాదంబున బిరుదైన గండపెండారమును సవరించి నాఁడు. ఇట్లు కోటికందర్ప సుందరాకారుఁడై యేతెంచు రాయ

నోలలాడిరి. కొందరు భక్తివినమ్రులై పునఃపునః ప్రణామములు సేయుచుండిరి. కొందరు హర్షపులకితగాత్రులై యాడుచుఁ బాడుచు గంతులు వేయుచుండిరి. కొందరు తదేక మనస్కులై, తమహృదయారవిందముల నామన్మథ మన్మథునే ప్రతిష్ఠించుకొని, యారాధించుచుండిరి. కొందరు జయజయ ధ్వానములు సేయుచుండిరి. కొందరు బరాబరులు సెప్పుచుండిరి. వందిమాగధులు హృద్యాన వద్యపద్య గీతంబుల రాయలను దద్వంశమును గీర్తించుచుండిరి. వారాంగనలు నృత్తగీతముల నలరించుచుండిరి.

గోవిందయజ్వను యాచమనాయసింగారిని గాంచినంతనే రఘునాథుఁడు పట్టపేన్గునుండి దిగి వారిదరి కేగి, యభివాదన మొనర్చినాఁడు, హర్షాశ్రువులు జాలువార, వారాతని నాశీర్వదించి, బిగియార గాగిలించుకొని యమందానానందము నందిరి. అనంతరము వేదాశీర్ఘోషంబులు సెలంగ, విప్రపుంగవులు హరితాక్షతలు జల్లిరి. కన్యకామణులు కపురంపుటారతులు పట్టిరి. పుణ్యాంగనాజనము సేసలుజల్లిరి. వృద్ధపురంధ్రీమణులు, పుష్పహారముల నలంకరించిరి. అంత రాయలు తన పట్టపేన్గు నధిరోహించెను. గోవిందయజ్వాదులను, మదగజముల నధిరోహించిరి. ముందర చతురంగబలములును నడచుచుండెను. భేరీమృదంగ పణవ పటహ మురవ ఢక్కా హుడుక్కాది వాద్యధ్వనులు దిక్కటాహంబులు పిక్కటిల్ల మ్రోగుచుండెను. రాజులును, గైజీతంపు పౌజులును, ఎన్నికగన్న

మన్నెదొరలును, అసమాన సాహస సమన్వితులగు హాసము వారును, సద్వంశ్యులగు విద్వత్కవులును, నటవిట పీఠమర్ద విదూషకాదులును వెన్నంటనే కీర్తి మొరయు నౌద్యోగంబు మీఱ నడచుచుండిరి. ఇట్లనన్య సామాన్య వైభవోపేతుండై రాయలు నగరు ప్రవేశించెను.

అచ్యుతరాయలవా రాదినమున శ్రీరంగము నుండి విచ్చేసి నిండుకొలువుండి పుత్రుని రాకకై యెదురుసూచు చుండిరి. ఆనాడిందిరా మందిరము నిగమాగమ విదులగు విప్రులచేతను, షడ్దర్శనీపారగులగు పండిత ప్రకాండులచేతను కర్ణాట కాంధ్రద్రమిళ ప్రబంధ నిర్మాణ నిపుణులగు కవితల్లజులచేతను సరస సంగీతకలా ప్రవీణులచేతను గిటగిటలాడుచు మహోజ్వల వైభవోపేతమై యుండెను. కొలువుకూటమునకు దవుదవ్వులనే రఘునాథుఁడు పట్టపేనుగునుండి దిగి, పాదచారియై యచ్యుత రాయలవారి సమ్ముఖమున కేతెంచి, తత్పాదారవిందములకు భక్తిపూర్వకముగఁ బ్రణమిల్లెను. ఆ సమయమున నాతండ్రియను భవించిన యానందమును వర్ణింప మాతరముగాదు. వీరాధి వీరుఁడును సద్గుణఖనియునగు నట్టి పుత్రునిగాంచిన యా తండ్రి జన్మయే ధన్యము. అతని జీవితమే సార్థకము. ఆనందాశ్రువులు జాలువారుచుండగా నాయన సింహాసనమునుండి లేచి హర్ష గద్గదమగు కంఠస్వరముతో నాతని నాశీర్వదించి, బిగియార గాగిలించుకొని, మూర్ధాఘ్రాణమును గావించి తన యరాస

సమున సుఖాసీనుని గావించెను. అంతట రామభద్రాంబ లేచి యీక్రింది పద్యము నాశువుగాఁ జెప్పెను.

"వేరే నీసరి రాజులు
భూరమణులు నిన్ను జాల బొగడుదురు భళీ
స్వారాజని రేరాజని
రారాజని యచ్యుతేంద్ర రఘునాథ నృపా"

అందరు హర్షధ్వనులు గావించిరి.

అంతట మహామంత్రులు లేచి, మరునాడే ప్రశస్తమగు ముహూర్తము గలదనియు, నందు మధురాంబా రఘునాథుల వివాహమహోత్సవము జరుపఁబడుననియు సభ్యుల కెఱుకపఱచఁ జేసిరి. అనంతరము హర్షధ్వనులతో సభ ముగిసెను.

